స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ- 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 * సంచిక 69 | హైదరాబాద్ | 14-3-63 | గురువారం | 4 పేజీలు 7 నయాపైసలు

స్టెయిన్‌లెస్ స్టీలు సామగ్రి ధరలు

హైదరాబాద్, మార్చి 18

స్టెయిన్‌లెస్ స్టీల్ పీటు ధర కిలో ఒకటి రూపాయలైతే సాధారణముగా స్టెయిన్‌లెస్ స్టీల్ సామగ్రి కిలో రు. 21 నుండి 25 రూపాయల అమ్మబడుతున్నది.

మన రాష్ట్రములో స్టెయిన్‌లెస్ స్టీల్ సామగ్రి ఉత్పత్తి చేసేందుకు 81 సంస్థలకు 1961 అక్టోబరు నుండి 1962 మార్చి కాలానికై కోటాలు ఇవ్వబడినవి. స్టెయిన్‌లెస్ స్టీలు లభిస్తుంటే అసిస్టెంట్ స్టీల్ అండ్ ఐరన్ కంట్రోలర్ కై సెమ్సులఇస్తారు కేవలం స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఈలోహాన్ని సరఫరా చేస్తుంది. ఈ సమాచారాన్ని నేడు రాష్ట్ర శాసనసభలో పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య తెలిపారు.

శ్రీ గొర్రెపాటి వేంకటసుబ్బయ్య రచనకు రు.2 వేల బహుమతి

హైదరాబాదు, మార్చి 18: శ్రీ గొర్రెపాటి వేంకట సుబ్బయ్య కీర్తి శేషులు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి పై తెలుగులో వ్రాసిన గ్రంథాన్ని ఉత్తమమైనదిగా నిర్ణయించి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ రు.2 వేల బహుమతిని ప్రకటించింది.

ఈ నెల 20 వ తేదీలోగా తిరుపతి వేంకటకవుల రచనలపై వ్రాయబడిన ఉత్తమగ్రంథ ప్రతిని సాహిత్యఅకాడమీ వెల్లడించగలదు.

చైనా సవాల్‌ను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలి

భోపాల్‌లో ప్రధాని నెహ్రూ పిలుపు

భోపాల్, మార్చి 18

తిరిగి చైనా మనపై దండయాత్రలో చైనా చాడీ చేయవచ్చని ఇంకా "చైనాముప్పు" తొలగిపోలేదని ప్రధాని నెహ్రూ నేడు హెచ్చరించారు.

ప్రభుత్వ భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ నిబ్బంది మరియు శిక్షణపొందుతున్న వారి సమావేశంలో ప్రసంగిస్తూ చైనాను మనం ఎదుర్కొని ఆ పోరాటంలో విజయాన్ని సాధించాలని కోరారు.

"శాస్త్రీయ మరియు పారిశ్రామిక పద్ధతుల ద్వారా భారతదేశము దారిద్ర్యాన్ని నిర్మూలించుకొనవలసి కృషి చేస్తున్నది- ఇది గొప్పవిషయమే కాని ఇంతకన్నా పెద్ద భారతదేశాన్ని మనము ఎదుర్కొనవలసియున్నది- అది చైనా దురాక్రమణ సవాల్- ఈ సవాలును ఎదుర్కొనడములో మనము కృతనిశ్చయులమవాలి అని ప్రధాని నెహ్రూ అన్నారు- చైనా ముప్పును ఎదుర్కొనడానికి భారతదేశము తన శక్తిని శీఘ్రీకరించుకోవాలని యుద్ధం ఒక్క సరిహద్దులలో మాత్రమే జరుగదని దానికి తగు ప్రతిచర్యలను ఫ్యాక్టరీలలోను, పొలాల్లోను కష్టించి పని చేసి పర్యవసరమైన భారీ విద్యుత్ పరికరాల కర్మాగారము పూర్తి చేసానికి పంబంధించినదని దీనిలో సమయానికి ఇబ్బందులు పరిహారాలకు దారితీసిన శాంతియుతముగా పరిష్కరించుకోవాలని ప్రధాని పలుమారు ఇచ్చారు-

శ్రీ నెహ్రూ మధ్యప్రదేశ్‌లో రెండు రోజుల పర్యటనలో నేడు ఇక్కడికి వచ్చారు- వీరికెంట శ్రీ దర్శ ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి పి- మజిత్సింగ్ గూడా వచ్చారు- కాయకారిగా విమానాశ్రయములో వీరికి గవర్నర్ హెచ్-పి-పటాస్కర్ ముఖ్యమంత్రి పి-సి- మంగోలాయ్ స్పీకర్ పండిత్ కుంజిలాల్ దూబే స్వాగతము చెప్పారు.

బందరు రేవునుంచి ఇనుపరాయి ఎగుమతి

యెత్తివేయవద్దని ప్రభుత్వానికి శ్రీ మండలి వెంకటకృష్ణారావు విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 18

మచిలీపట్నం సముద్రరేవు ద్వారా పోగుతున్న యినుపరాయి ఎగుమతి వ్యాపారాన్ని యెత్తివేసే విషయాన్ని ప్రభుత్వము పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది-

ఎగుమతుల వ్యాపారాభివృద్ధి విషయంలో ఒకటుగాలుగా బందరు సముద్ర రేవు యొక్క ప్రయోజనకారిగా వున్నదని మాజీ యం- పి- శ్రీ మండలి వెంకటకృష్ణారావు రాష్ట్ర కమ్యూనికేషన్ల మంత్రి పి పర్వీంచిన మెమోరాండంలో తెలిపారు-

ఈ సమస్య కూడా యీ రేవుకుంటి వెద్దయెత్తున యినుపరాయి ఎగుమతి జరుగుతుందని నిదుకు 1,09,927 టన్నులు యిక్కడినుంచి యెగుమతి అయినదని ఆయన వివరించారు. ప్రభుత్వము తనవిర్ణయాన్ని తిరిగి పరిశీలించాలని రేవుఅభివృద్ధి సంఘం బందరు రేవుఅభివృద్ధి విషయంలో కనిన వృత్తాత్మక సూచనలను అనుసరించి రేవాలని ఇక్కడినుంచిరిగే యినుపరాయి ఎగుమతులను నిలిపివేయాలన్న ఉత్తర్వులను పరిశీలించాలని శ్రీ వెంకట కృష్ణారావు తమ మెమోరాండంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అందోలు తాలూకాలో కలరా

10 మంది మృతి

తోగిపేట, మార్చి 18

అందోలు తాలూకాలోని గ్రామాలలో మొన్నటివరకు హెల్తు కార్యాలయమునుండి అందిన సమాచారము ప్రకారము మొత్తము 10 మంది మరణించినట్లు సుమారు 4200 మందికి టీకాలు తీసినట్లు తెలుస్తున్నది.

కలరాకు గురి అయిన గ్రామాలు ఇవి:

తరవులూరు, చౌటకూరు, పాడిదెన్ కల్లి, ఎల్లాపూర్.

హెల్తు ఇన్‌స్పెక్టరు శ్రీ యం. ఎ. జలీలు వెళ్ళి టీకాలు తీయటము, గోలీలు వేయటము, మాతుల్లో మందులు పోయటము, అరోగ్యము, శుభ్రత గురించి ప్రజలకు చెప్పటము జరుగుచున్నది.

జాతీయ క్రమ శిక్షణ దినోత్సవం

మార్చి 25వ న్యూఢిల్లీలో

న్యూఢిల్లీ, మార్చి 18

జాతీయ క్రమశిక్షణ దినోత్సవము ఈసంవత్సరం మార్చి 25వ తేదీన న్యూఢిల్లీ జాతీయ స్టేడియంలో నిర్వహించబడుతుంది. జాతీయ క్రమశిక్షణ పథకము క్రింద పరిష్కారం (అల్వార్) లోని కేంద్ర శిక్షణ సంస్థలో ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 11 రాష్ట్రాలకు చెందిన 650 మంది లోధక శిక్షణార్థులు కూడా ఆ రోజున జరిగే బ్రహ్మాండమైన ప్రదర్శనలో పాల్గొంటారు.

మూడుగంటలపాటు జరిగే ఆవాటి కార్యక్రమాలలో క్రీడలు, వ్యాయామ విన్యాసాలేకాక దేశభక్తి గీతాలాపన భారతీయ పూర్వసంస్కృతి సందర్శన వ్యక్తీకరించే విశేష కార్యక్రమాలు కూడా ఉంటాయి.

గుంటూరు జిల్లాలో రాగి గనులు

న్యూఢిల్లీ, మార్చి 18

భారత భూగర్భశాస్త్ర సర్వేశాఖ ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు జిల్లాలోని నల్లకొండ దొనకొండ, బండమెట్టు ప్రాంతాలలో వ్యాపారరీత్యా ముఖ్యము గల రాగిగనులను కనుగొన్నదని తెలుస్తున్నది- ఈశాఖకు చెందిన ప్రాథమిక ఖనిజవిభాగం 1959-60, 1960-61వ సంవత్సరాలలో క్షేత్ర పరిశోధనలు నిర్వహించి, దేశంలో అన్ని ప్రాంతాలలోనూ ప్రాథమిక ఖనిజం కోసం త్రివర్ణముగా అన్వేషణ కొనసాగించే నిమిత్తం భూగర్భశాస్త్ర సర్వేశాఖ ఈ విభాగాన్ని ఏర్పాటు చేసింది-

ఈరాగి గనులప్రాంతం గుంటూరు జిల్లాలోని నల్లకొండ శాఖా కార్యస్థలము నుంచి 20 కిలోమీటర్ల దూరములో ఈశాన్యంనుంచి నైరృతిదిక్కుగా వ్యాపించిన కొండలలో ఉన్నాయి-

వీటి విషయమై పూర్తి పరిశోధన, ఖనిజ స్వభావము ఇది ఎంత దొరుకుతే తెలుసుకోడానికి డ్రిల్లింగ్ పనులు మొదలయినవని కొనసాగించవలసిందిగా సర్వేశాఖ సిఫారుచేసింది.



గౌరిగూడలోని 5 కేజీ కైన్ల కెమికల్ ఎక్స్‌ప్లోజన్ ఈనెల 13వ తేదీన కేంద్ర రక్షణశాఖ కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జగజీవన్ రాం ప్రారంభోత్సవం జరిపారు.

న్యూఢిల్లీలో జర్మన్ టెలివిజన్ స్టూడియో

హేంబర్గు (జాడ్), మార్చి 18

పశ్చిమ జర్మనీలో ఉన్న కేంద్రం వద్దనే టెలివిజన్ కేంద్రాలలో ఒకటయిన వార్తు జర్మన్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ న్యూఢిల్లీలో టెలివిజన్ స్టూడియో కేంద్రాన్నొకదానిని నెలకొల్పింది. జర్మన్ దేశానికి ఇదే ప్రథమదిదేశ కేంద్రం. ఇది ఆసియా దేశాలకు చిత్రవార్తా సంగ్రహ కేంద్రంగావనిచేస్తుంది. ఇందిరాగాంధీ భారత సమాచారశాఖా మాత్యులు శ్రీ రెడ్డి ఈ కేంద్రానికి ప్రారంభోత్సవము జరిపారు. ఇండియా, పాకిస్తాన్, ఆఫ్గనిస్తాన్, నేపాల్, బర్మా, సిలోన్, థాయిలాండ్, లావోస్, విజత్నామ్, కాంబోడియా, మలయా, ఇండోనేషియాదేశాల వార్తాచిత్రాలు దాన్యమెంటరీలు తియ్యడానికి ఈ స్టూడియోనుపయోగిస్తారు. తూర్పు ఆసియా దేశాలమధ్య విశేష విషయాలను సంగ్రహించడమేకాక రాజకీయ ఆర్థిక, సాంస్కృతిక విషయాలపై సమాచారం సేకరించి అరగంట టెలివిజన్ నివేదికలు తయారు చేయడం కూడ ఈ కేంద్రం నిర్వహిస్తున్నది.

(యు.పి.యస్.)

మూగివానికి మాటలు

కడప, మార్చి 18

నడవలేరు సంవత్సరాల నుండి మాట్లాడ లేకపోయిన మనిషికి శస్త్రచికిత్సకల్ల మాటలువచ్చాయి. ఇదివరకే ఆపే శస్త్రవైద్యుడు శస్త్రచికిత్సద్వారా గొంతులో కార్టిలేజ్ లోని (మెత్తటిముక్క) ఒక భాగానికి ప్లాస్టిక్ ప్లేట్స్‌ను అతికారు- ఈ చికిత్స ఒకనిదారి పాటు జరిగింది.

"ఉక్రెయిన్‌లోని ఒక గ్రామస్థుడయిన రోగి ఇవాన్ బు గోస్కీ కాల్కిలో పడిపోయి గొంతుకు గాయపడగా మూగవాడయ్యాడు. డాక్టర్లు, దెబ్బతిన్న కంఠనాళపు కార్టిలేజ్‌ను తీసివేసి, ఊపిరితిత్తులకాయి ఒక గొట్టం అమర్చారు.

ఇన్ని సంవత్సరాలూ ఇవాన్ బు గోస్కీ మూగ వాడయినా విద్య నభ్యసించి ఎకౌంటెంటు అయ్యాడు.

నదీజలాల వివాదం పైరాష్ట్రప్రభుత్వం పట్టు వీడరాదు

అన్యాయం జరుగకుండా చూడాలని అసెంబ్లీలో నభ్యుల వాదన

హైదరాబాద్, మార్చి 18

కృష్ణా-గోదావరి నదీ జలాల వివాదం, గుల్జారీ కమిషన్, ఇతర అనుబంధ అంశాలు నేడు ఇరిగేషను విద్యుచ్ఛక్తి డిమాండ్ల చర్చ సందర్భంగా శాసనసభలో ప్రాధాన్యం వహించాయి.

కలువుపు సభ్యులు కృష్ణా-గోదావరి నదీ జలాల సమస్యపై ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిన శాసన సభ శాసన మండలి సభ్యులు మూకుమ్మడిగా రాజీనామా ఇవ్వాలని అభిప్రాయపడినారు. శ్రీ కె. రామచంద్రయ్య ఇట్టి చర్యవల్ల కలుగబోయే ఫలితం శూన్యమని దీనివల్ల ప్రధానిని నెహ్రూ లాంటి జాతీయ నాయకులకు పదవి వేస్తేసరి అని అన్నారు.

స్వతంత్రపార్టీ యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ నాయకులు శ్రీ జి. లచ్చన్న, కె. వి. నారాయణరెడ్డి నదీ జలాలపైగల 1951 ఒప్పందాన్ని తిరుగతోడటానికి రాష్ట్రప్రభుత్వం ఒప్పుకోరాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ ఈ వివాదంపై వాటాలాన్ని అడుగుతున్నాయని గుల్జారీ కమిషన్ తు వాటాలాని తొలిఅంకంలాంటి దన్నారు శ్రీ లచ్చన్న. కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్ శ్రీ శైలం పోచంపాడు ప్రాజెక్టులపైపనిఆపుమని ఆదేశించినటులు తెలుస్తున్నదని ఇది శోచనీయమైన అంశమని అన్నారు.

శ్రీ కె. వి. నారాయణరెడ్డిమాట్లాడుతూ 1951ఒప్పందం సవరించడానికి ప్రత్యేక పరిస్థితులుకలవని ఏర్పడలేదని అన్నారు; పొరుగు రాష్ట్రాలు కలసి ఆంధ్రప్రదేశ్‌పై కుట్ర పన్నుతున్నాయన్నారు.

శ్రీమతి రుక్మిణి దేవి (శాం) మైసూర్ ప్రభుత్వం స్వర్ణముఖి తదితర పనుల నీటిని అడ్డగిస్తున్నందున అనంతపురంజిల్లాకు నీరు లేకుండా పోతున్నదన్నారు.

ప్లానింగ్ కమిషన్ మంజూరితో నిమిత్తము లేకుండా పోరుపాలు, శ్రీ శైలం పాతెక్టుల రాష్ట్రప్రభుత్వం చేపట్టాలని శ్రీ ఎల్. నరసింహారావు (శాం) కోరారు.

కేంద్రము ఆంధ్రప్రదేశ్‌కు మోసం చేయజాలదని లంబ్రుదు తమ పాక్షుల సాధించుకోలేరు కారని అన్నారు. నదీ జలాల వివాదములో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయము జరుగకుండా ముఖ్యమంత్రి చూడాలని కోరారు వీరు.

జి. రామస్వామిరెడ్డి (శాం) ప్రధాని నెహ్రూ కార్యము కలిగించుకోవలసి ఈ విచారము పరిష్కారము కావలసినదే మోనన్నారు.

ఇరవైఎనిమిది నూతన కల్పనలకు బహుమతులు

1962-63 లో కనిపెట్టిన వానిలో ఇద్దరు ఆంధ్రులకు బహుమతి

న్యూఢిల్లీ, మార్చి 18

కేంద్ర వ్యాపార, పరిశ్రమ మంత్రిత్వశాఖ శాలూకు నూతన కల్పనల అభివృద్ధిబోర్డు 28 మంది పేర్లను 1962 63 సంవత్సరానికి వారి నూతన కల్పనలకుగాను బహుమతి విజేతలుగా ప్రకటించింది. మేలురకం శస్త్రచికిత్సా పరికరాలు, పారిశ్రామిక యంత్రాలు, దొంగను పట్టుకునే పేటిక, నోట్లను లెక్కించే ఆటోమేటిక్ యంత్రాలను ఉపయోగకరమైన పరికరాలను కనిపెట్టినందు. రు. 50 నుంచి రు. 5000 దాకా విలువగల బహుమతులను పొందిన వారిలో ఉన్నారు.

బట్టలను నునుపు చేసేందుకు ఉపయోగపడే విద్యుచ్ఛక్తి పరికరాన్ని అభివృద్ధి పరచిన యువ ఇంజినీర్ శ్రీ ఎస్. ఆర్. ఖాన్ కు (అహమ్మదాబాదు) అన్నిటికన్నా ఉన్నత బహుమతి రు 5000 ఇవ్వబడింది.

సోడాయాష్, సోడియం బైకార్బొనేటు, కాల్షియం కార్బొనేటు మొదలైన వానిని తయారు చేసేటప్పుడు ఉపఉత్పత్తిగా లభించి వస్తాలను శుభ్ర పరచడానికి ఉపయోగించే వాటిని రూపొందించుటకు అభివృద్ధి పరచబడిన విధానాలను కనిపెట్టిన డా. కె. వి. ఎస్. ఆర్. ఆంజనేయులుకు (న్యూఢిల్లీ) వ్యక్తిగత నోట్లను మొత్తం నోట్లనుచాలాతటస్థపరిచే యంత్రాన్ని కనిపెట్టిన శ్రీ జాన్ పర్వేజ్ ఫిలిప్సుకు (నాగపూర్) ఒక్కొక్కటి రూ. 200 విలువగల బహుమతులు ఇవ్వబడినాయి.

రూ. 2000 విలువగల బహుమతులు ముగ్గురికిలభించాయి. "పద్మవాణి" పవర్ మేలురకపు శస్త్రచికిత్సా పరికరాలను కనిపెట్టిన డా. కె. ఎస్. కాళ్యప్‌కు (న్యూఢిల్లీ) వస్త్రాలపై అద్దడానికి ఉపయోగించే యంత్రాన్ని కనిపెట్టిన శ్రీ కిశోర్ రాజ్ దివాన్ చంద్‌కు (బొంబాయి) వీరు ఎంత లోతున ఉన్నప్పటికీ కేవలం ఎంతఎత్తున ఉన్నప్పటికీ అనేటి ఒక్క పరిశోధనకుఉపయోగపడేయంత్రాన్ని కనిపెట్టిన శ్రీ జాన్ అలెగ్జాండర్ డయాస్ (బొంబాయి) యీబహుమతులు ఇవ్వబడినాయి.

"మెకానికల్ పల్సుహార్వెస్టర్"ను కనిపెట్టిన శ్రీ రామన్‌లాల్ అమృత్‌లాల్ పరీఖ్‌కు (గుజరాత్‌లోని మిథపూరు) మంగరాలలో అని తేలికగా ఉరేట్లు మడత పెట్టటానికి మోనుకు పోటానికి వీలుగాను ఉరేట్లుపెక్కు అభివృద్ధులను రూపొందించిన శ్రీ కపూర్ సింగ్ గుప్తా కు ఘుమాసికి ఢిల్లీ ఒక్కొక్కరికి రు. 1500 ఇవ్వబడినాయి.

ఆరుగురికి ఒక్కొక్కరి రు. 1000 చొప్పున ఇవ్వబడినాయి. పైపురైట రర్లకు మేలురకపు కీలోర్డును రూపొందించిన స్వ శ్రీ పి. కె. లక్ష్మీనారాయణన్. వి. సుబ్రమణ్యన్. పి. కె. స్వామినాథన్లకు రు.500 ఇవ్వబడింది. శ్రీ కె. కె. లోప్ (కలకత్తా) శ్రీ కన్ హైయాలాల్ ద్వారకదాస్ (ఒక్కుర్) శ్రీ ఉరుగిటి అప్పారావు (వాల్తేరు)కు ఒక్కొక్కరికి రు. 500 బహూకరించబడింది. వీరిలో శ్రీ ఉరుగిటి అప్పారావుగారు మేలు రకమయిన పెట్టెను రూపొందించారు. ఈపెట్టె దొంగచేతిని పట్టుకోటమేగాక అలారం గూడా కొట్టుతుంది.

దొంగలనుంచి రక్షించుకునే సాధనాన్ని కనిపెట్టిన శ్రీవిష్ణుదాస్ గుప్తకు (మద్రాసు) రు. 250 ఇవ్వబడింది.

సర్వశ్రీ జి. ఎస్. టక్కర్ (బహుమ్మదునగర్) రామదేవ్ దాస్ (హోషియార్పూర్) ఆర్. పుర్కాయస్థ (బొంబాయి)కు ఒక్కొక్కరికి రూ. 200 ఇవ్వబడింది.

శ్రీ ఎ. ఎస్. రామమంత రావ్ (మైసూరు శ్రీ గిర్రా జ్ మల్ (న్యూఢిల్లీ) వీరికి ఒక్కొక్కరికి రు. 100 బహూకరించబడింది.

సర్వశ్రీ ఉపాధ్యాయ పాండే (లక్నో) ఎస్. పి. కృష్ణన్ (నీరిపూర్ కాగజ్‌నగర్)కు వారి నూతన కల్పనలకు ఒక్కొక్కరికి రు.50 బహూకరించబడింది.

స్నేహ విశ్వవిద్యాలయంపై దుష్ప్రచారం

ఇండోనేషియా విద్యార్థుల ఖండన

మాస్కో, మార్చి 18

లుమంబా స్నేహ విశ్వవిద్యాలయములోగల వివిధజాతుల విద్యార్థులలో ఇండోనేషియా వారు మొక్కువ మంది వున్నారు. ఈవిశ్వవిద్యాలయానికి 50 దేశాలనుండివచ్చిన విద్యార్థులు మొత్తము సంఖ్యలో ఇండోనేషియా వారు పదియవవ తు మందివున్నారు. వారు శ్రద్ధగా చదువుకుంటున్నారు.

ఇండోనేషియా విద్యార్థి సంఘ అధ్యక్షుడు హార్మన్ బాతుల్ ఒక టాస్ విలేఖరితో మాట్లాడుతూ యీ స్నేహ విశ్వవిద్యాలయము పై పాశ్చాత్యదేశాల పత్రికలలో వస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రముగా ఖండించారు- విశ్వవిద్యాలయములో తమజీవితం ఆనంద దాయకముగా వున్నదని ఆయన విశదీకరించారు.

అరబ్ భాషాధ్యయనం

18 భారతీయ విశ్వవిద్యాలయాలలో సౌకర్యాలు

న్యూఢిల్లీ, మార్చి 18

అరబిక్ భాషలో ఉన్నశాస్త్రాధ్యయన, పరిశోధనల నిమిత్తము 18 భారతీయ విశ్వవిద్యాలయాలలో సౌకర్యాలు కల్పించబడినాయి. ఇందులో 4 కేంద్ర విశ్వవిద్యాలయాలు మిగతా తొమ్మిది రాష్ట్రవిశ్వవిద్యాలయాలు.

బెనారస్ హిందూవిశ్వవిద్యాలయములో అరబిక్, పర్షియన్, ఉర్దూ భాషల అధ్యయనానికిగాను ప్రత్యేకముగా ఒకశాఖ ఏర్పాటుచేయబడింది. అదేవిధముగా అలీగఢ్ ముస్లిమ్ విశ్వవిద్యాలయం, ఢిల్లీ విశ్వవిద్యాలయం విశ్వభారతి విశ్వవిద్యాలయంలోలో ఇందునిమిత్తము ప్రత్యేక శాఖలు ఉన్నాయి.

అలీగఢ్ కాశీలో ఎమ్. ఏ. డిగ్రీ కోర్సు నిర్వహించే 18 విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం కూడా ఉన్నది.

భారతీయ దళాలపై చైనా ఆరోపణలు

స్పాంగుర్ సరస్సు ప్రాంతంలోకి చొచ్చుకొని వస్తున్నాయట

పెకింగ్, మార్చి 18

టిబెట్‌లోని స్పాంగుర్ సరస్సు ప్రాంతంలోకి భారతీయ దళాలు చొచ్చుకొని వచ్చాయని చైనా భారత ప్రభుత్వానికి ఒక అక్షేపణ తెలిపిందని నవచైనా వార్తాసంస్థ తెలుపుతున్నది.

స్పాంగుర్ సరస్సు ప్రాంతంలో భారతీయ దళాలు చైనాను రెచ్చగొట్టుతున్నాయని ఈనెల 10వ తేదీన చైనా భారత ప్రభుత్వానికి అక్షేపణను తెలిపినదని నవచైనా వార్తాసంస్థ తెలుపుతున్నది.

ఈ సందర్భంగా చైనా 7వ తేదీన భారత ప్రభుత్వానికి అందచేసిన లేఖలోని అంశాల భారతప్రభుత్వం నిరాకరించడమేకాక చైనాయే భారతదేశము పై దురాక్రమణ జరిపినటులఆరోపించినదని నవచైనా వార్తాసంస్థ పేర్కొన్నది. చైనా తన లేఖలో భారతదేశపు దురాక్రమణ తత్వాన్ని విరోధించగలదని తెలిపిందట.

చైనా యుద్ధవిరమణను అమలు జరుపడమేకాక స్వకక్షాలైన పరిహారము సమస్యా పరిష్కారానికి తమపై న్యాయ ఉపసంహరించుకున్నదని అందరికి తెలుపని భారతదేశమే దురాక్రమణ విధానాన్ని కొనసాగించుచున్నదనిచెంగ్ ఆరోపిస్తున్నది. చైనా పరిహారదళాల ఉపసంహరణవల్ల ఇండియా లాభపడుతున్నదట.

ఈ సమస్య ప్రాంతంలో భారతీయ దళాలు బాల్గుపార్లు ఉల్లంఘనను జరిపాయని చైనా తన పత్రంలో పేర్కొన్నది. ఈఆక్షేపణ పత్రం పెకింగులోని భారత రాయబారి కార్యాలయానికి అందచేయబడింది. ఈ సంఘటనలన్నీ ఫిబ్రవరి 11 నుండి 14వ తేదీలోగా జరిగాయట.

చైనా పరిహార్దు వివాద పరిష్కారానికి చేస్తున్న శాంతియుత ప్రయత్నాలను భారతప్రభుత్వము తప్పుగా అంచనావేస్తే చైనా భూభాగంలోకి ఇదే రీతిగా భారత సైన్యాలు చొచ్చుకోవస్తుంటే పరిహార్దులతో తిరిగితిరిగి పరిస్థితి పర్యవసిస్తుందని చైనా ఈ లేఖలో హెచ్చరించింది.

భిలాయ్ ఉక్కు కర్మాగారంలో అధికోత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 18

భిలాయి ఉక్కు కర్మాగారంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (1962-63) ఒక మిలియను టన్నుల ఉక్కు ఉత్పత్తి చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. ఈ ఉత్పత్తి లక్ష్యమునకు ఉన్న బాకీలంచే మూడు వారాలు ముందుగా సాధించబడింది. ఈ కర్మాగారానికి నడపబడిన పోలియట్ ప్రాజెక్టు నివేదిక సమర్పించి ఈకర్మాగారం యొక్క పాలనా ఉత్పత్తి శక్తికూడా ఇదే.

భారతదేశంలో ఉక్కు కర్మాగారాలలో ప్రత్యేకముగా పూర్తి పాలు సరి ఉత్పత్తి శక్తిని పని ప్రారంభమైన తర్వాత ఇంత స్వల్పకాలంలో సాధించబడినదికూడా భిలాయి కర్మాగారమే. ఈ కర్మాగారం 1961 మార్చిలో ప్రారంభించబడింది.

అవివాహితుల కుటుంబాలు

మ్యూనిచ్ (జాడ్), మార్చి 18

పశ్చిమ జర్మనీలోని స్టాఫెన్‌స్టీన్ పట్టణంలో స్థానిక ప్రభుత్వ శాసనము ప్రకారం పట్టణంలో ఉన్న ప్రతి ఆడగొర్రెకు మగగొర్రెకూడా ఉండగా ఉండాలని నిర్బంధము ఉంది. ఒకప్పుడు స్థానికసంస్థ అధ్యక్షుల వారు మగగొర్రె చచ్చిపోయింది. ఒంటరిగా ఉన్న ఆడగొర్రెకు మగగొర్రెను సంపాదించి కలుపుకున్నారు. ఈవార్త వినగానే అవివాహిత వృద్ధురు ఏకాంత జీవితం గడపలేక పోతున్నామని అభ్యర్థిస్తూ స్థానిక పరిషత్ అధ్యక్షుల వారికి తమకు భర్తలను సమకూర్చమని విన్నవించుకున్నారు.

(యు. పి. యస్.)

డా॥ రాజన్ బాలుకు మిర్యాలగూడెం నర్తకుల శ్రద్ధాంజలి

మిర్యాలగూడెం, మార్చి 18

శ్రీ డా॥ రాజన్ బాలు ఆకస్మిక మరణ వార్త విని వెంటనే పట్టణ వ్యాపార సంస్థలు సంపూర్ణ హర్తాల్ చేయనైనది. ఈసందర్భములో నర్తక సంఘ సభ్యుల సంతాపసభ ఏర్పాటు జరిగి ది శ్రీ కె.అదినారాయణ గుప్త అధ్యక్షతన వహించారు.సభలో పరిశాప తీర్మానం చేయనైనది.

ఉర్దూమిలాప్ సంపాదకునికి జోహార్లు

నగర మున్సిపల్ కార్పొరేషన్ చే

హైదరాబాదు, మార్చి 18

నిన్న జరిగిన నగర మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో ఉర్దూ మిలాప్ దినపత్రిక సంపాదకులు మహోన్నత కృష్ణ మృతికి సంతాపం తెలుపుతూ సానుభూతి తీర్మానం చేయబడింది. నవాబ్ మహిద్‌యార్ జంగ్ మృతికి నివాళి వెల్లడిస్తూ మరో తీర్మానం చేయబడినది నిన్నటి సమావేశానికి నగర మేయర్ శ్రీ మతి కుముదినీదేవి అధ్యక్షత వహించారు. సమావేశంలో సానుభూతి తీర్మానం ఆమోదించిన మీరట సభ్యులు 3 నిముషాలపాటు మౌనాన్ని పాటించారు.

డా॥ రాజన్ బాలుకు నివాళి

నర్తకులు

హైదరాబాదు, మార్చి 18

ప్రముఖ నర్తకుడు డా॥ రాజన్ బాలు అకస్మాత్తుగా మరణించడం పట్ల నర్తకులు తమ సంతాపం తెలిపారు. ఆయన మరణం కళారంగానికి తీరని లోటని వారు పేర్కొన్నారు.

భారతీయ దళాలపై చైనా ఆరోపణలు

స్పాంగుర్ సరస్సు ప్రాంతంలోకి చొచ్చుకొని వస్తున్నాయట

పెకింగ్, మార్చి 18

టిబెట్‌లోని స్పాంగుర్ సరస్సు ప్రాంతంలోకి భారతీయ దళాలు చొచ్చుకొని వచ్చాయని చైనా భారత ప్రభుత్వానికి ఒక అక్షేపణ తెలిపిందని నవచైనా వార్తాసంస్థ తెలుపుతున్నది.

స్పాంగుర్ సరస్సు ప్రాంతంలో భారతీయ దళాలు చైనాను రెచ్చగొట్టుతున్నాయని ఈనెల 10వ తేదీన చైనా భారత ప్రభుత్వానికి అక్షేపణను తెలిపినదని నవచైనా వార్తాసంస్థ తెలుపుతున్నది.

ఈ సందర్భంగా చైనా 7వ తేదీన భారత ప్రభుత్వానికి అందచేసిన లేఖలోని అంశాల భారతప్రభుత్వం నిరాకరించడమేకాక చైనాయే భారతదేశము పై దురాక్రమణ జరిపినటులఆరోపించినదని నవచైనా వార్తాసంస్థ తెలుపుతున్నది. చైనా తన లేఖలో భారతదేశపు దురాక్రమణ తత్వాన్ని విరోధించగలదని తెలిపిందట.

చైనా యుద్ధవిరమణను అమలు జరుపడమేకాక స్వకక్షాలైన పరిహారము సమస్యా పరిష్కారానికి తమపై న్యాయ ఉపసంహరించుకున్నదని అందరికి తెలుపని భారతదేశమే దురాక్రమణ విధానాన్ని కొనసాగించుచున్నదనిచెంగ్ ఆరోపిస్తున్నది. చైనా పరిహారదళాల ఉపసంహరణవల్ల ఇండియా లాభపడుతున్నదట.

ఈ సమస్య ప్రాంతంలో భారతీయ దళాలు బాల్గుపార్లు ఉల్లంఘనను జరిపాయని చైనా తన పత్రంలో పేర్కొన్నది. ఈఆక్షేపణ పత్రం పెకింగులోని భారత రాయబార కార్యాలయానికి అందచేయబడింది. ఈ సంఘటనలన్నీ ఫిబ్రవరి 11 నుండి 14వ తేదీలోగా జరిగాయట.

చైనా పరిహార్దు వివాద పరిష్కారానికి చేస్తున్న శాంతియుత ప్రయత్నాలను భారతప్రభుత్వము తప్పుగా అంచనావేస్తే చైనా భూభాగంలోకి ఇదే రీతిగా భారత సైన్యాలు చొచ్చుకోవస్తుంటే పరిహార్దులతో తిరిగితిరిగి పరిస్థితి పర్యవసిస్తుందని చైనా ఈ లేఖలో హెచ్చరించింది.

ఉర్దూ పత్రికా సంపాదకుడు మృతి

హైదరాబాదు, మార్చి 18

ఉర్దూ పత్రిక సంపాదకుడు శ్రీ కృష్ణ మృతికి సంతాపం తెలుపుతూ సానుభూతి తీర్మానం చేయబడినది. నవాబ్ మహిద్‌యార్ జంగ్ మృతికి నివాళి వెల్లడిస్తూ మరో తీర్మానం చేయబడినది నిన్నటి సమావేశానికి నగర మేయర్ శ్రీ మతి కుముదినీదేవి అధ్యక్షత వహించారు. సమావేశంలో సానుభూతి తీర్మానం ఆమోదించిన మీరట సభ్యులు 3 నిముషాలపాటు మౌనాన్ని పాటించారు.

దామోదర్ లోయ కార్పొరేషన్

న్యూఢిల్లీ, మార్చి 18

1963-64 సంవత్సరపు దామోదర్ లోయ కార్పొరేషన్ బడ్జెటు లో రు. 17,849 వేల మేరకు లాభ నష్టం చూపబడినవి.

ఈ కార్పొరేషన్ బడ్జెటు అంచనాలు కన్న రాష్ట్రప్రభుత్వ కేంద్ర జరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి పాఖీత్ మహ్మద్ ఇబ్రాహీంచే సమర్పించబడినవి.

రోడ్డుమీద-రైలుమీద నడచే జీపు

పూనా మోటార్ ట్రాన్స్‌పోర్టు డివిజన్ అధికారిచే తయారీ

పూనా, మార్చి 13

పూనా మోటార్ ట్రాన్స్‌పోర్టు డివిజన్ పోరీసు సూపరింటెండెంటు డి-వి- రావ్ మోటార్ శకటాలపైనే కాక రైలు పట్టాలమీద నడచే విధంగా నూతన పద్ధతిని కనిపెట్టారు. ఈ పద్ధతిలో ఒక జీప్ రైలు పట్టాలపై నడపించవచ్చును. యీ నూతన విధానాన్ని ఇనిపెట్టినందుకు శ్రీరావుకు రు. వెయ్యి నగదు బహుమతి యివ్వబడింది. జీప్ రైలు కారు వస్తుకము మీటర్ గేజ్ పై నడుపుటకు అనుకూలముగా నిర్మించబడింది- ఇట్టిదే బ్రాడ్ గేజ్ పట్టాలమీద గూడా నడుపుటకు మరో శకటం తయారుచేయబడింది-

సూపర్ సానిక్ ఫైటర్ విమానాలు

భారతీయ నిపుణులతో కలసి తయారుచేయ కెయిరో ప్రయత్నం

కెయిరో, మార్చి 18

భారతీయనిపుణులతోకలసి సూపర్ సానిక్ ఫైటర్ విమానాల సమష్టిగా ఉత్పత్తిచేసే విషయమై చర్చించుటకు ఇక్కడినుండి ఒక విమానాల ఉత్పత్తి నిపుణులు బెంగళూరు వెళ్ళారు.

కెయిరోకు 16 మైళ్ళదూరములో హెల్వాన్ వద్ద ఒక విమానాల ఉత్పత్తి ఫ్యాక్టరీకలదు. దీనిలో మిగ్ 21 విమానాలకన్నా మేలిరకం సూపర్ సానిక్ ఒక విమానాల ఉత్పత్తి ప్రయత్నం జరుగుచున్నది- గత పదిసంవత్సరములే ఈ ఫ్యాక్టరీకి ప్రెసిడెంట్ నాసర్ శంకుస్థాపన చేశారు.

ఇరువర్గాల ఘర్షణలో 8 మందికి గాయాలు

వెల్లూరు, మార్చి 18

రోడ్డుకు హోటలు రావూర్ నుండి తిరిగివస్తున్న గ్రూపుపై మరోగ్రూపు దాడిచేయడంవల్ల 8 మంది గాయపడినారు. వెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చబడినారు.

ఇక్కడికి అందినసమాచారం రెండవ వర్గంవారు మొదటిగ్రూపు ఎక్కి వస్తున్న బస్సును దారికాచి ఆపారట. బస్సు ఆగగానే వారిపై దాడి చేశారట. ఈ సంఘటన పోటపాలెంవద్ద జరిగింది- గూడూరు రైల్వేస్టేషన్ వద్ద ఈ దాడి చేసినవారిలో 30 మంది పోటపాలెంవద్ద 8 మంది అరెస్టుచేయబడినారు-

ఆఫ్ఘనిస్థాన్‌నుండి మార్షల్ షావలీ రాక

న్యూఢిల్లీ మార్చి 18

ఆఫ్ఘనిస్థాన్ నుండి మార్షల్ షావలీ 19వతేదీన వర్యటనకై నిన్న రాజధానికి వచ్చారు. ఆయనవెంట కుమారుడు ప్రిన్స్ అబ్దుల్ వలీ, కోడలు ప్రిన్సెస్ బిల్కిస్ (ఆఫ్ఘనిస్థాన్ రాజకుమారి) ఉన్నారు.

విమానాశ్రయంలో విశేషంగా కాశ్మీరియుత్పత్తిమంత్రి శ్రీ దివాన్‌చంద్ వారికి స్వాగతమిచ్చారు. షావలీ మొట్టమొదట ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్‌ను దర్శించారు.

భారతప్రభుత్వ అతిథులుగా షావలీ దంపతులు న్యూఢిల్లీలో గడిపి వడగర్, ఆగ్రా, హైదరాబాదు, బొంబాయి, కొరంగాబాదు, బెంగుళూరు, శ్రీనగర్, డెహ్రాడూన్ లకు వెళ్ళుట వ్యవస్థకమైనది.

తంతితపాలాశాఖ

కర్నూల్, అనంతపూర్ జిల్లాలు మరియు తెలంగాణలోని ఖమ్మం మెట్ జిల్లామినహా మిగతా అన్ని జిల్లాలకు టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ డివిజనులో జిల్లా వారీగా (ప్రతి విషయంలో కనీసం రు. 5000/- వరకు) తంతి పాలాశాఖ భవనములకు (1) చిన్న తరహా మరియు ఒరిజినల్ పనులు (2) వార్షికరిపేర్లు, ప్రత్యేక రిపేర్ల నిర్వహణకు ఆమోదించబడిన కంట్రాక్టర్లనుండి కార్యాధ్యక్షుని తరఫున డివిజనల్ ఇంజనీర్ టెలిగ్రాఫ్స్ హైదరాబాద్ డివిజన్ వారి దగ్గర నీడ్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ ఫారములు ఇతర వివరములను డివిజనల్ ఇంజనీర్ టెలిగ్రాఫ్స్ హైదరాబాద్ (అం. ప్ర) కార్యాలయము నుండి పని రోజులలో నగదు రు. 5-25 న. పై. చెల్లించి పొందవచ్చును. అన్ని వివరములతో పూర్తిచేయబడిన సీల్డు టెండర్లను 30-3-1968 మధ్యాహ్నం 12-00 గంటల వరకు తీసుకోబడును. టెండర్లు హాజరయిన టెండరుదార్ల సమక్షంలో 30-3-1968 సా॥ 2-0 గంటకు తెరవబడును.

DA – 2194(14)/68

శుభకృత్ సం॥ ఫాల్గుణ బ॥ చవితి రా॥ 10-24 స్వాతి రా॥ 2-21 ఉ॥ శే॥ 7-28 వరకు (శాలివాహన శకము: 28-12-1889) 14-3-1968 గురువారము

"ఏమిగతి లక్ష్యభేదముం
దా మేలుగఁ జేయు
ధన్వి తత్పరుఁ డై
యోగాముల చిత్తుఁడు
మోక్షం బా మె యి
సాధించువాఁ డహం
కృతిదూరా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

14 మార్చి 1968

గురువారము

కలకత్తా చర్చలు

—(o)—

కాశ్మీర్ తదితర సమస్యలను గురించి చర్చించడానికి భారత, పాకిస్తాన్ దేశాల ప్రతినిధివర్గాలు కలకత్తాలో వాలుగవసారి సమావేశమైనవి. కలకత్తా సమావేశానికి సంబంధించిన అనధికార వార్తలు కొన్ని పత్రికలలో ప్రకటితమగుచున్నవి. ఈవార్తల ప్రకారము కలకత్తా సమావేశము ప్రారంభములోనే భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ స్వర్ణ సింగ్ పాకిస్తాన్, కమ్యూనిస్టు చైనా దేశాలమధ్య యిటీవల కుదిరిన సరిహద్దు ఒడంబడికను లేవనెత్తి వారని తెలియు చున్నది. పాకిస్తాన్, కమ్యూనిస్టు చైనాదేశాలకు కాశ్మీర్ సరిహద్దులనునిర్ణయించెడిహక్కు, అధికారములేవనియు, భారత-పాకిస్తాన్ దేశాల మధ్య-కలకత్తాలో జరుగనున్న చర్చలను భగ్నపరచడానికి మాత్రమే యీ ఒడంబడిక మీద యిటీవల సంతకాలు జరిగినవనియు, భారత ప్రజలు, ప్రభుత్వము యీ అవవిత్ర ఒడంబడికను తీవ్రముగా గర్హించుచున్నారనియు సర్దార్ స్వర్ణ సింగు కలకత్తా సమావేశములో స్పష్టము చేసినట్లు పత్రికా వార్తలు వెల్లడిచేయుచున్నవి. ఇందుకు భారత ప్రభుత్వమును, భారత ప్రతినిధివర్గ నాయకుని అభినందించ వలసియున్నది.

ఇటీవల కాశ్మీర్ విషయమున భారతదేశము కొంతవరకు పట్టు సడలించినది; పట్టు సడలించినదనినచో కాశ్మీర్ విలీనమును గురించిగాని, కాశ్మీర్ మీద మనకున్న సార్వభౌమాధికారమును గురించిగాని మన అభిప్రాయము మారినదని గాదు; కాశ్మీర్ భారతదేశ అంతర్భాగము అను సత్యము చారిత్రకముగా, రాజకీయముగా, న్యాయశాస్త్రరీత్యా శాశ్వతమైనదని భారత ప్రభుత్వము భావించుచున్నది. కాని పాకిస్తాన్‌తో కాశ్మీర్ విషయమున చర్చలకు సిద్ధము కావడములోనే భారత ప్రభుత్వము కొంతవరకు పట్టు సడలించినది. పాకిస్తాన్‌కు శాంతి యుత సంప్రదింపులద్వారా వివాదాలను పరిష్కరించుకొనవలెనను ఉద్దేశ్యము యెంతమాత్రమునులేదు; అందేగాక భారత దేశముతో స్నేహ సంబంధాలను యేర్పరచుకొనవలెనను కోరికగూడ పాకిస్తాన్ సైనిక నియంతలలో కనుపించుటలేదు. అందుచేతనే ప్రతిదళయందును ఉభయదేశాల మధ్య జరుగుచున్న సంప్రదింపులను భగ్నము చేయడానికి ప్రయత్నాలు జరిగినవి.

రావల్‌పిండిలో భారత, పాకిస్తాన్ దేశాలమధ్య సంప్రదింపులు ప్రారంభమైన సందర్భమున పాకిస్తాన్, కమ్యూనిస్టు చైనాలమధ్య సరిహద్దుఒడంబడిక కుదిరినట్లు అధికారిక ప్రకటనలు వెలువడినవి. కలకత్తా సమావేశము జరుగుటకు ముందు సరిహద్దు ఒడంబడిక మీద సంతకాలు జరిగినవి. ఈ నాటకాన్ని జాగ్రత్తగా గమనించినచో పాకిస్తాన్, చైనా దేశాలు భారత దేశాన్ని బెదరించడానికి, భయపెట్టడానికి ప్రయత్నము చున్నవని తెలియగలదు. ఒకవైపున కాశ్మీర్ విషయమున మన దేశముతో పాకిస్తాన్ సంప్రదింపులు జరుపుచున్నది; మరొకవంక సంప్రదింపులు జరుపుచున్న ప్రాంతముమీద తనకు సార్వభౌమాధికారము ఉన్నటుల నటించుచు కమ్యూనిస్టు చైనాతో సరిహద్దు ఒడంబడిక కుదుర్చుకొన్నది. పాకిస్తాన్ ప్రవర్తన హాస్యాస్పదముగా నున్నది. పాకిస్తాన్ యెడ యికమెత్తదనము, ఓరిమి యెంతమాత్రమును పనికిరావు. పాకిస్తాన్‌తో అర్థరహితమైన సమావేశాలను జరిపిగూడ లాభము లేదు. భారత ప్రతినిధివర్గము యిట్టి ఉద్దేశ్యముతోనే కలకత్తా సమావేశములో చాల స్పష్టమైన, కఠినమైన వైఖరిని అవలంబించినది; పాకిస్తాన్ వగటి వేషాలను అంతమొందించడానికి యింతకంటె మంచి మార్గము మరొకటిలేదు.

కొల్లేరుప్రాంతం

వెనుకబడ్డదిగా ప్రకటించాలని సర్వసేవకుల తీర్మానం

మచిలీపట్నం, మార్చి 18

కొల్లేరుప్రాంతీయ సర్వసేవకసమావేశము, శ్రీ గోరా (గోపరాజు రామచంద్రరావు) అధ్యక్షతన సమావేశము ఈ నెల 16న కైకలూరులో జరిగినది- ఆ సమావేశములో కొల్లేరు ప్రాంతములో కష్ట, నష్టముల విషయాలలోను, ఆంధ్రలో "నీరా" త్రాగినట్లు దుర్వినియోగమైనందున ఫిబ్రవరి 1వ తారీఖునుండి, శ్రీ గాంధీ సేవాశ్రమంలో, (కుండవల్లి) శ్రీ మాచవెల్లి మల్లిఖార్జునపై "అమరగుణనిరసనదీక్ష" పూనిన సందర్భములో ప్రభుత్వం ఆలస్యంకంటే నిర్లక్ష్యముగా యున్నందుకు విమర్శిస్తూ ఈ దిగువ వారు మాట్లాడిరి. శ్రీ సాధు సుబ్రహ్మణ్యము శ్రీ గోరాజి. శ్రీ లవణము. శ్రీ యిర్నేని మార్యాదారాయణ, శ్రీ చింతా ఆంజనేయులు, శ్రీ తమ్మినేని విశ్వేశ్వరరావు, శ్రీ మంచా వెంకటనర్సయ్యగార్లు మాట్లాడిరి. శ్రీ మేకతి మాధవరావు (తెలంగాణా జిల్లాల మధ్య సేవాదళ్ సైనికుడు) శ్రీ గుప్తతు నెల 2వ ప్రకటించిన "బ్రాహ్మణోపధ్యేయము" అను ప్రకటన సభలోచదివి వినిపించిరి

సభకు చాలామంది కొల్లేరుప్రాంత రైతులు, కార్యకర్తలు విచ్చేసిరి- ఈ సభకు శ్రీ యలమంచిలి శాస్త్రిరావు (మాజీశాసనసభ్యులు కాంగ్రెసు ప్రతినిధి) వర్షాటుచేసిరి-

ఈ దిగువ తీర్మానములు సభికులు సర్వసమ్మతముగా ఆమోదించిరి-

భారత మాజీ రాష్ట్రపతి "శ్రీ దాసరి రాధాకృష్ణప్రసాదు" గారి మరణమునకు గాఢ సంతాపమును వెలిబుచ్చుతూ వారి కుటుంబమునకు పామధూతిని వెల్లడిస్తూ తీర్మానం చేయబడినది-

కొల్లేటి ప్రాంతములో, ప్రత్యేకముగా, బుడమేరు; చంద్రాయ్ తయిమ్ పరియాలలో ప్రభుత్వమునకు రైతులకు మధ్య "దళారీలు" కొంతమంది పెట్టుబడిదార్లు తామునంటలకు నీరు సరఫరా చేస్తున్నామని రైతులందరి పంటలో పుట్టిన 8 శేర 4 బస్తాలు చొప్పున రైతులనుండి అరద్దస్తీగా, నీటికిరుసాక్రింద వసూలుచేసే విధానాన్ని ఖండించుచూ ప్రభుత్వము వెంటనే కలుగజేసికొని విచారణజరిపి రైతులకు రక్షణ కలుగజేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడమయినది.

కొల్లేటి ప్రాంతం. ప్రత్యేకముగా కైకలూరు తాలూకాలోని ప్రాంతం. వంటలవరదవల్ల దెబ్బతిని చోవుచుంటవల్ల ప్రజలు అల్పులపాలయి అర్థికముగా వెనుకబడి యున్నారు. అప్పులు దీర్చలేని స్థితిలో యుండగా అట్టి ప్రజలపై అదనపు పన్నులు, విధించుటవల్ల ఆందోళన వ్యక్తపరుస్తూ ఈప్రాంతాన్ని వెనుకబడ్డ ప్రాంతముగా ప్రకటించి ఆదనపు పన్ను లను ఎత్తివేయవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించడమైనది.

పరిహారానికి వెనకముందులకలకు ముందు ఆగుటవల్ల ప్రజలు అర్థికంగా వెనుకబడి యున్నారు- ప్రజలను ఈ దుస్థితినుండి తొలగించవలెనన్న కొల్లేటి సమగ్ర ముంపు నివారణ పథకము అమలుపర్చక పోవుటవల్ల ప్రజలకు దాదాపు 8 కోట్లు, ప్రభుత్వానికి దెబ్బదిలతలు ప్రతి సంవత్సరం ఆదాయం పోతున్నది. కావున ప్రభుత్వం వెంటనే ఈ పథకాన్ని అమలు పర్చవలెను. చంద్రాయ్‌కాలువ, రెగ్యులేటర్ ప్రాజెక్టు దరియాలో వంటకాలువలుత్రవ్వి నీటివసతి కలుగజేయకుండాచే రైతు కూలీలు మించిన రెటర్‌మెంటు, లెవీ, రైతులపై ప్రభుత్వము విధిరించింది- యిది అన్యాయము గన సాగకు నీటివసతి కలుగజేయుటకు "చంద్రాయ" కాల్వ తవ్వవైపులగల పైడు కాల్వలను వాల్చవ మైలువరకు త్రవ్వించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడమైనది.

ప్రస్తుతాంశం

ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత

చైనావారి ప్రచారంలోని బండారం బట్టబయలు

చైనావారి వ్యవహారం యింట్లో యీగల మోత, బయట అంగారి మోతగా ఉంది మాడోస్తే దేశంలో జనమేవత నిలయతాండవంచేస్తున్నా బయటికి మాత్రం జామేదో అందలం ఎక్కి బోర్లా పడుతున్నట్లు డబ్బా కొట్టుకొంటూ ఉంటారు చైనావారు. వారు పాగిందే ఈ పదవారంలో ఎక్కువగా "విప్లవాత్మకమైన" - "పెల్లుబికే" - ఈ మొదలయిన పదాలు ఎక్కువగా వినిపిస్తూఉంటాయి. "విప్లవాత్మకమైన ఉత్సాహం" "పెల్లుబికే స్నేహ పదార్థాలూ" అంటూ దొర్లిపోతూంటుంది పదజాలం వారి ప్రచారంలో. అంటే చైనాలో యేపని జరిగినా విప్లవాత్మకమైనదని, పట్టుదలతో సాగిపోతూంటుందని జనానికు తోచాల్సి ఉంటుందన్న మాట. జనానికి వారుచాటే ఈపదజాలం చైనాదేశపు ప్రజల్లో వ్యక్తమయ్యే ఉదాసీనతనూ, నిస్పృహనూ కప్పిపుచ్చడానికే. ప్రజల్లోని ఈ ఉదాసీనతకు కారణం చైనా ప్రభుత్వ అధికారులు ప్రజలను సరియైనమార్గంలో నడిపించలేకపోవడమే. తమదేశంలో జరిగే అవకతవకలను కప్పిపుచ్చుతోవడానికిగాను చైనా ప్రభుత్వం కాప్ట్రీలలో చెలువడే వార్తా పత్రికలు కెలికాకురాసా నిషేధించారు. అంతదాకా ఎందుకు? ఒక కాప్ట్రీనికి చెందిన పత్రికలను పొరుగు కాప్ట్రీలో అమ్ముతోవడానికి కూడా యెల్లప్పుడూ అవకాశం ఉండదు. అయినా అప్పుడప్పుడు కాప్ట్రీ పత్రికలు ఒకటి అరా హాంకాంగ్ చేరుతూంటాయి. పశ్చాంతీపుడో ఒక పత్రిక కనిపిస్తూంటాయి. టాంగ్-పాన్-జ-పాన్ అనే ఉత్తర చైనా వార్తా పత్రిక ప్రతి ఒకటి ఈదిగంగా హాంకాంగ్ చేరింది. దానిలో పెకింగ్ పత్రికా ప్రతినిధులు పురపాలక మండలి చేసిన విజ్ఞప్తిని ఒకటి ప్రచురించారు.

ఉదాసీనతనూ, నిస్సహాయతనూ అతిక్రమించడానికి పాటు పడవలసిందిగా దేశవాసులకూ, అధికారులకీ, ప్రజలనికీ కూడా దానిలో విజ్ఞప్తి చేశారు. పెకింగ్ పరిసరాల్లో చేసుకుంటూ ఉత్తర చైనాలో కూడా అనావృష్టి పాలయిన ప్రాంతాల్లోని ప్రజల్లో ఆశాభావాన్ని పురోత్సవలసిందిగా పెకింగ్ పురపాలక మండలి విజ్ఞప్తి చేసింది. అనావృష్టివల్ల ఏర్పడిన పరిస్థితులు ఎదుర్కోవడానికి పత్రికలు విప్లవాత్మకమైన ఉత్సాహము ప్రదర్శిస్తున్నట్లు దానిలో యెక్కడా లేదు. కాగా తగినంత ఉత్సాహము కనిపించవలదని వారువిధానం వ్యక్తపరిచారు. ఇన్నర్ మంగోలియా, ఉత్తరశ్యాంగ్సూరాష్ట్రాలలోనిరాన్ని ప్రాంతాలలో మొక్కలూ, పెరులూ వాడిపోయాయి. మంచినీటికి కరువైంది. 1962వ సంవత్సరం ఆఖరు నుంచి శైత్యపు కాప్ట్రీలో వర్షాలు పడగా పడనే లేదు. దానిమూలముగా అనావృష్టి పరిస్థితులు యేర్పడి యీ యేడు వేసంగిలో కావలసిన పంట పరిగా లేదు. లూఫీ కాప్ట్రీలో తీవ్రకాలం అంతా వానలు పడనే లేదు. అక్కడ అనావృష్టి పరిస్థితులు ఇంకా అలాగే ఉన్నాయి. శ్యాంగ్సూ కాప్ట్రీలో క్రింద్రటి సెప్టెంబరు నెలనుంచీ ఇరవయిరోజు వానలే లేవు. దానివల్ల పొరుగునేఉన్న అన్‌హాయ్ కాప్ట్రీలో చెదురుమదురుగా జల్లులుపడినా వాతావరణం ఇంకా పొడిగానే ఉన్నది. ఉత్తర చైనాలోనూ దానికి ఆనుకుని ఉన్న ఇన్నర్ మంగోలియా, మంచూరియా, పడమటి చైనా ప్రాంతాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నముగా ఉన్నదని అక్కడ చిన్నచిన్న పొదలు పెరిగిపోతున్నాయని ప్రభుత్వ యాజమాన్యములో ఉన్న చైనా వార్తా సంస్థ వ్రాసింది. కొంతకాలంపాటు వాతావరణ పరిస్థితులు ఇలాగేఉండవచ్చునని కూడా ఆ వార్తా సంస్థ మాచరించింది. ఇటువంటి పరిస్థితుల్లో కూడా చైనావారు చెవుకుంటూ ఉండేవిప్లవాత్మకమైన ఉత్సాహం ఎక్కడాకనిపించడం లేదు. పెకింగ్ పురపాలక మండలి ఫిబ్రవరి 9వ తేదీన సమావేశమై గోధుమ పైరులు కాపాడేందుకూ వసంత ఋతువులో వాట్లువేసేందుకూ తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించింది. ఈ అనావృష్టి పరిస్థితులలో అధికారులు తమ శేమి పట్టకట్టుగా వ్యవహరిస్తున్నందుకుగర్హిస్తూ ఒకతీర్మానం చేసింది ఆ పురపాలక మండలి. పెకింగ్ పరిసరాలలో మంచి నీటి పథకాలు విభావంకూడా పరిగా పనిచేయడం లేదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. అంటే చైనావారు బహ్మాండంగా పొగుడుకుంటూవచ్చిన "న్యూ టూంబ్సు" రిజర్వాయర్లవల్ల తగినరక మంచినీరు సరఫరా కావడము లేదని తేలిపోయింది. ఈరిజర్వాయర్ల నిర్మాణానికే చైనా అధ్యక్షుడు శ్రీ "లూషావ్‌ఛీ"- ప్రధాని శ్రీ "చౌఎన్ లై" - మార్షల్ "భూషే" ప్రభృతులు పట్టి రెచ్చిపోస్తున్నట్లు పాటోలు పాడుతూంటి ప్రచారం చేశారు చైనా అధికారులు. అయితే ఈమధ్యఎప్పుడూ ఈ మహాకాయకలు ఈ రిజర్వాయర్ల భాయలనైనా వెళ్లినట్లు యెక్కడా కనిపించడం లేదు. ఇది చైనాలో ఈ వాడు ఉన్నపరిస్థితి. దీనికాలైనా వారు పెట్టుకోకే. విప్లవాత్మకమైన ఉత్సాహ పత్రులను అభివర్ణించుకుంటేవేదా!

— శ్రీ సుధాకర్ భట్

విద్యార్థినుల కొరకు ప్రత్యేక బస్సు సర్వీసు

నేటినుంచి జంటనగరాలలో ప్రారంభం

హైదరాబాద్, మార్చి 18

జంటనగరాలలోని విద్యార్థినుల కొరకు స్కూలుబేళలందు ప్రత్యేక బస్సులు ఈనెల 14నుంచి నడుపుటకు ఆర్.టి.సి సంస్థ నిర్ణయించింది- దీనివల్ల బస్సుస్టాపులవద్ద విద్యార్థిని విద్యార్థులు రద్దీ తగ్గగలదని భావించబడుచున్నది. ఈబస్సులు తూర్పు కింది వాలుగు రూట్లలో విద్యార్థినులకు అందుబాటులో ఉంటవి- విద్యానగర్ నుంచి హాలాయగూడా- వైయం.సి.ఏ. (వయా) పుల్‌పేట గడేశ్ దేవాలయం; విద్యానగర్ నుంచి హాలాయగూడా (వయా) ఫతేమైదాన్, తర్నాకనుంచి రెసిడెన్సీ వయా వైయం-సి-ఏ; మరియు ఎఫ్ - వై - కార్నర్‌నుంచి రెసిడెన్సీ (వయా) ఫతేమైదాన్ వీటి రాకపోకలు ఈ కింది విధంగా ఉంటవి-

విద్యానగర్ నుంచి ఒక బస్సు ఉదయం 7-50 గంటలకు బయలుదేరుతుంది- వైయంసిఏ-గర్డనుంచి బయలు 12-45 లకు పోతుంది- మరొక బస్సు ఉదయం 7-45 లకు విద్యానగర్ లో బయలుదేరుతుంది- వైయంసిఏ-నుంచి 12-45 లకు పోతుంది-

తర్నాకనుంచి ఉదయం 7-50 లకు బయల్దేరుతుంది. రెసిడెన్సీనుంచి బయలు 12-45 లకుపోతుంది- ఎఫ్ వై కార్నర్ నుంచి ఉదయం 7-45 లకు ఒకబస్సుబయల్దేరుతుంది. రెసిడెన్సీవద్దనుంచి బయలు 12-40 లకు ఒకబస్సు పోతుంది- ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల సందర్భంలో ఆర్.టి.సి-వే ప్రత్యేకబస్సులు నడుపవలసియున్నాయి. ఈ బస్సులు రెసిడెన్సీ హాంపల్లి బస్సు స్టాపులవద్ద అందుబాటులో వుంటుంది- .....

వడిపోలాలకు కొత్తరకం నాగలి

ఒడిస్సా, మార్చి, 18

వరి పొలాల్లో నడిచేయడానికై ఒడిస్సాప్రభుత్వపాయ యంత్రనిర్మాణ కర్మాగారం ఒక కొత్తరకం నాగలిని తయారుచేసింది. ఈ నాగలిని ట్రాక్టరుకుకట్టి నడిపిస్తే అది ఒకసారి బల్లు చాళ్లువేస్తుంది- అది భూమిని 33 సెంటీమీటర్లలోతున దున్నుతుంది. దీనితో పొలంలోని ప్రతి మూలను దున్నవచ్చును-

ఈ కొత్తరకం నాగలిగంటకు ఒక అరహెక్టారు (సుమారు 1 1/4 ఎకరం) భూమిని దున్నగలదు-

బంగారంపై కంట్రోలుకు నిరసనగా హర్తాళ్

4 రోజుల పాటు జరుపుటకు గుంటూరు బంగారు, వెండి వర్తకుల నిర్ణయం

గుంటూరు, మార్చి 18

గుంటూరు బులియన్ అండ్ జ్యాయిలరీ మర్చంట్సు అసోసియేషన్ కార్యవర్గ సమావేశం సంఘాధ్యక్షులు శ్రీ సోగ్‌మల్ పున్నంచంద్ అధ్యక్షతన (అసోసియేషన్ ఆఫీసు భవనములో) యీనెల 8న జరిగింది. సమావేశంలో కావించిన తీర్మానములు యివి:

"బంగారు కంట్రోలు ఆక్టు" వల్ల షరాబు వ్యాపారస్తులకు, బంగారపు వర్తకులకు విపరీతమైన నష్టమునాశించినది. రాష్ట్రంలో అమ్మకపడిన బంగారపు వస్తువులకు మాత్రము అమ్ముకోనుటకు ఎక్కువలైసెన్సు యివ్వమని ఇండియా గవర్నమెంటువారి గోడ్డులోర్డు కొంతకాలంవారి కోరినమీ, యింతవరకు సైసు యివ్వడం దువల్లమనమ్నా. ఆంధ్రప్రదేశ్ బంగారు, వెండివర్తకులు, రైతుసంఘం వారిఆదేశము ప్రకారము వల్లమన్నూ యీనెల 14నుండి 17 వరకు అనగా మూడురోజులు కొట్లు, షరాబులవర్తకులందరూ కట్టివేసి, హర్తాల్ జరుపుటకు నిశ్చయించినట్లు తీర్మానించడమయినది.

బంగారము కంట్రోలు ఆక్టువల్ల జీవనము పోయిన బంగారము పని చేయు జీవనవిధానాలకు 29-1-68 సం. తీర్మానము ప్రకారము 6 బస్తాల నియ్యము ఇవ్వడమైనది. ఇప్పుడు రెండవదశా సహాయముగా 5 బస్తాల నియ్యము, బంగారము, వజ్రాల వర్తకసంఘమువారు యిచ్చుటకు తీర్మానించడమైనది.

గుంటూరులో గల యితర వర్తక వ్యాపారపు అసోసియేషనుల వాళ్లుకూడా మరాబు వ్యాపారస్తులకు పాసుబుకు యీచూపుమని కోరుచు తీర్మానించడమైనది.

భారతదేశాన్ని గురించి నాలుగు కాలు

కాశీ, మార్చి 18

భారతీయప్రజలకూ అమెరికా ప్రజలకూ మధ్య మైత్రిని గురించి "భారత దేశానికి విడ్కోలు" అనే నాటకము తొలి ప్రదర్శనము యిక్కడ జరిగింది. కాశీ ఇన్నవిట్టు గీతుల్లా రచ్చులోప్ దీనిని రచించారు. 19వ శతాబ్దములో ప్రఖ్యాత అమెరికా యాత్రికుడు జీవాల్డ్రిన్ విద్యాని భారతదేశాన్ని సందర్శించిన ఉదంతం యీనాటక రచనకు ఆధారము.

ప్రస్తుతము కొందరు ప్రముఖ అమెరికా కళాకారులు భారత ప్రజల జీవితాన్ని గూర్చి రచనలు చేస్తున్నారు. ప్రసిద్ధ వాగ్గేయకారుడూ, సంగీత శాస్త్రవేత్త అయిన నియానీ టాగూర్ రచించిన "జీవితమూ, ఆశ" ఆధారముగా ఒక నృత్య నాటకము తయారు చేయబడింది. నియానీ యిదివరకు సోవియట్ దేశములో కొలిపారిగా టాగూర్ రచించిన "చిత్ర" నాటకము ఆధారముగా ఒక నృత్య నాటకాన్ని ప్రదర్శించారు. దానిని కయువిచేక్ సంగీత నాటకశాల ప్రదర్శించింది.

అమెరికా జాన్ వాగ్గేయకారుడూ కోపిక్ కవిక్ తాను భారతదేశములో పర్యటించినప్పుడు విన్న జానపద గీతాల ఆధారముగా ఒకపెద్ద సంగీత రచన తయారు చేశారు. ఈ బృంద వాద్య సంగీత రచన త్వరలో బాకూలో ప్రదర్శించబడుతుంది.

జాగిర్ జాగిరోవ్ అనే మరొక సంగీత విద్వాంసుడు మహాభారతములోని నల దమయంతుల కథను ఆధారముగా చేసుకుని ఒక నృత్య నాటకాన్ని తయారు చేస్తున్నారు.

(టాస్.)

ఏప్రిల్ 21 న బడ్వేలు, జగిత్యాల ఉపఎన్నికలు

హైదరాబాద్, మార్చి 12

ఆంధ్ర శాసనసభకు బడ్వేలు, జగిత్యాల నియోజకవర్గాల నుండి ఉపఎన్నికలు వచ్చే ఏప్రిల్‌లో జరుగగలవని తెలుస్తున్నది.

శ్రీ వి. చిదానందం (స్వతంత్ర పార్టీ) మృతివల్ల బడ్వేలు స్థానం, శ్రీ ధర్మారావు ఎన్నికను ఎన్నికల ట్రిబ్యునల్ రద్దుచేసినందున జగిత్యాల స్థానం ఖాళీగా ఉన్నాయి.

నామినేషన్లకు మార్చి 27, పరిశీలనకు 29, ఉపసంహరణలకు ఏప్రిల్ 1 గడువు తేదీలు. పోలింగు 21 న పోలింగ్ జరుగుతుంది.

రెండు ఉపఎన్నికల్లో స్వతంత్ర పార్టీ పోటీపడుతుందని తెలుస్తున్నది. ప్రజా కాంగ్రెసు ఎన్నికల కమిటీ మార్చి 15 న సమావేశమౌతుంది.

మున్సిపల్ యేరియాలో సరఫరాఅయ్యే నీటి రేటు

రూ. 1-61 న. పైసలనుంచి రూ. 3 లకు పెంపుచేయుటకు వరంగల్ మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయం

(మా ప్రత్యేక విలేఖరి)

వరంగల్, మార్చి 18

వరంగల్లు పురపాలకసంఘ ప్రత్యేక సర్వసభ్య సమావేశము గత గురువారము సాయంత్రం టౌన్‌హాలులో పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ పి. ఉమారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. ఈ ప్రత్యేక సమావేశము వివిధ పారిశ్రామిక మరియు విద్యా సంస్థలకు నీటి అమ్మకం ధరను పెంచు చేయుటకై ఏర్పాటు చేయబడింది.

సమావేశ ప్రారంభంలో పురపాలక సంఘ కార్యదర్శి శ్రీ రామకృష్ణయ్య చౌదరిగారు మాట్లాడుతూ నీటి సరఫరా రేటును అధికంచేస్తూ సర్వసభ్య సమావేశం లోగడ తీర్మానించినా కొన్ని పాంశేకక కారణాల వలన అమలుపరచటం సాధ్యపడలేదని ఇప్పుడు ధర పెంచటం నీటి అమ్మకం వరకే కాని పన్ను పెంచటం కాదనే అభిప్రాయానికి వచ్చినందున సభవారి ముందుకు తేవటమైందన్నారు.

ఆజంజాహిమిల్లు, భాషీపేట మరియు వరంగల్ రైల్వే స్టేషన్లు, పారిశ్రామికవాడ, పారిశ్రామిక సంస్థలు, ఇంజనీరింగు కాలేజీకు పురపాలక సంఘం సరఫరా చేస్తున్న నీటి ధరను ప్రతి వేయి గ్యాలన్లకు రు. 1-61 న. పై. నుండి రు. 3-0-0 పెంచుతూ ఏకగ్రీవంగా తీర్మానించింది ఈ సమావేశము. ధర పెంచటంవలన ఆదనముగా పురపాలక సంఘానికి రు. 1,40,000 చేలు లభ్యం కాగలదని అంచనా వేయబడింది. ప్రస్తుతం ఈ సంస్థలనుండి నీటి అమ్మకం క్రింద రు. 1,60,000 లభ్యమౌతున్నది.

మున్ముందు జరిపియంపై వలువురు కూలంకషంగా చర్చించారు. పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఆదవాల సత్యనారాయణరావుగారు 1962 మేలో చేసిన ఈ తీర్మానం అప్పుడే అమలుకు తెచ్చినట్లయితే పురపాలక పరిధానికి ఆదాయం వచ్చేది కదా! అనవసరంగా అసంబద్ధమైన సందేహాలతో జాప్యంచేసి వచ్చే ఆదాయాన్ని నిరోధించటం జరిగిందని అరోపించారు.

ఇంకా ఈ చర్చలో శ్రీయుతులు కె. రాజేశ్వరరావు, గంగు సత్యనారాయణ మొదలగువారు పాల్గొన్నారు.

ప్రస్తుతం ఈ సంస్థలకు ఈ క్రింది విధంగా నీరు సప్లయిచేయబడుతూంది, ఆజంజాహిమిల్లుకు నెలకు 24,00,000 గ్యాలన్లు, భాషీపేట-వరంగల్లు రైల్వే స్టేషన్లకు 54,00,000 గ్యాలన్లు. వరంగల్ పారిశ్రామిక సంస్థలకు పారిశ్రామికవాడతోసహా 1,81,000 గ్యాలన్లు మరియు ప్రాంతీయ ఇంజనీరింగు కాలేజీకు 5000 గ్యాలన్లు సరఫరా చేయబడుతూంది. అయితే ఈ నీరు తమకు సరిపోవటంలేదని ఎక్కువ కావాలని చాలాకాలంగా వత్తిడి చేస్తున్నారు. పారిశ్రామికసంస్థల దృష్ట్యా ఆయా సంస్థలకు నీరు అధికంగా సరఫరాచేసేవిషయం ఇప్పుడు లేదని, కొత్తనీటి సరఫరా పథకం పూర్తి చేయనంతవరకు వారు ఇబ్బంది పడవలసి వస్తుందని పురపాలక సంఘాధ్యక్

నగర వార్తలు

శ్రీ పద్గురు మార్తాండ మాడిక్య స్వామి ఆరాధనోత్సవాలు

శ్రీ పద్గురు మార్తాండ మాడిక్య స్వామి ఆరాధనమహోత్సవములు ఈ నెల 14 నుంచి 16 వరకు శ్రీ స్వామి వారి ఆస్థానమహాపీఠ మహారాజ అధిపత్యమున జరుగుతాయి. మహోత్సవ సందర్భములో ప్రతిరోజు ఉదయము మహాపూజ హారతి మరియు త్రికాలార్చన కొన్ని కార్యక్రమములు జరుగును- సమయానుకూలముగ హరికీర్తన బుర్రకథలు పాటలు మరియు కార్యక్రమములు జరుగును- 14వ తేదీ కార్యక్రమములు నికింద్రాబాద్‌లోని శ్రీ మాడిక్య స్వామి గాదిలోను శుక్రవారం శనివారం- కార్యక్రమములు శ్రీ మాడిక్య స్వామి గాదిలో గౌలిపుర లాంసింగ్ బాదలో జరుగును.



హైదరాబాద్-ఎ

శుక్రవారం మార్చి 15

405.4 మీ (740 కిలో సై)

ఉ: 6-30 సుప్రభాత్, 6.35 కార్యక్రమ వివరణ, 6.45 భక్తి రంజని, 6 55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగు, 7-15 వర్తమానాంశం, 7-20 గాంధీ మార్గం, 7.30 ఆర్. రాధ, ఆర్. వాగలక్ష్మి, 7-45 విఠల్ రావు యెల్లిప్పా బాదక్: క్లారినెట్, 8.00 అం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 డి. సరోజ, 9.00 వర్తమాన సమాప్తి.

మ: 11-40 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడనుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12.30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 కేంద్ర యోగశాలలకు (విజయవాడనుండి రిలే), 1-30 విఠల్ రావు యెల్లిప్పా బాదక్: క్లారినెట్, 1-40 హిందీ, 1.50 తెలుగు, 2-00 హైదరాబాదు లిపి వలె, 2-10 ఉ-వా, 2 20 హైదరాబాదు లిపి వలె 2-30 వర్తమానసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 మరాఠీ లోకగీతాలు 7-00 తెలుగు, 7-15 గాంధీ సర్ (హిందీ), 7-30 హైదరాబాదు లిపి వలె, 7-45 శాస్త్రీయ సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 8.55 (ఢిల్లీ నుండి రిలే), 9-00 అం-వా 9-15 ఉ-వా, 9-30 బాటిక (విజయవాడ నుండి రిలే), 9.45 బాటిక (హిందీ), 10-15 విఠల్ రావు ఎల్లిప్పా బాదక్: క్లారినెట్, 10-35 వాతావరణ మార్పు, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలో సై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలో సై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలో సై)

మ: 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 12-20 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, ఆర్. రాధ, ఆర్. వాగలక్ష్మి, 2-30 ప్రసార సమాప్తి

50.12 మీ (4990 కిలో సై)

సా: 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 జయభేరి పాటిక (మద్రాసు నుండి రిలే) 7-45 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఢిల్లీనుండి రిలే, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 డి. సరోజ, 9-50 హైదరాబాద్ ఎ వలె, 10.35 వాతావరణ సూచన, వర్తమాన సమాప్తి.

విజయవాడ

(357.1 మీ (840 కిలో సై)

ఉ: 6-30 సుప్రభాతం, 6-35 వర్తమాన విశేషాలు, 6-45 భక్తి రంజని, (హైదరాబాదు నుండి రిలే), 7-00 తెలుగు, 7-15 పేటి విశేషము, 7-30 గాంధీమార్గము, 7.30 నిరాహారుడు శ్రీ రామకృష్ణ శాస్త్రి. వయొలిన్, 8-00 అం-వా, 8-15 దేశభక్తి గేయములు (హైదరాబాద్ నుండి రిలే), 8-30 హైదరాబాద్ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-30 రాష్ట్ర గానము, 11-40 మాధ్యమిక పాఠశాలకు, 12-10 భారతదేశము: వైశాల్యము 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 విశ్వవిద్యాలయాలకు 1-30 ఫిల్మ్ సంగీతం. 1-40 హిం-వా. 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, వర్తమాన సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 జయభేరి- రూపకము- (మద్రాసు నుండి రిలే), 7-45 సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 8-55 ప్రసిద్ధాంశం, 9-00 అం-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 లక్కి ఇల్లు నాటిక రచన: ఎస్. కోటీశ్వరరావు. 9-45 నిరాహారుడు శ్రీరామ కృష్ణ శాస్త్రి: వయొలిన్. 10-35 వాతావరణ సూచన, వర్తమాన సమాప్తి.

"అలిండ్" కేబుల్స్ ద్వారా విద్యుత్తు ప్రసరించనివ్వండి!

మీ గృహములకు లేక కర్మాగారములకు అవసరమయ్యే యెడల "అలిండ్" కేబుల్స్ ఉపయోగించే యెడల వాటి నాణ్యతల నమ్మకము మీకే తెలియును.

"అలిండ్" ఇన్సులేటెడ్ కేబుల్స్

అల్యూమినియం ఇండస్ట్రీస్ లిమిటెడ్,
కంధార (కేరళ స్టేట్)చే తయారు చేయబడినవి.

ఐ. ఎస్. స్పెసిఫికేషనుల ప్రకారం ఇండియాలో తయారు చేయబడుచున్న అల్యూమినియం కేబుల్స్‌లో ప్రసిద్ధము.

ఎలక్ట్రిసిటీ బోర్డులు, పి. డబ్ల్యు. డి. లు ప్రయివేట్ ఎలక్ట్రిసిటీ మరియు పారిశ్రామిక సంస్థ నిర్వహణలు, ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సైర్ సెక్షనల్ కమిటీ) మరియు డి. జి. ఎస్. అండ్ డి. లచే ఆమోదించబడినవి.

"అలిండ్ కేబుల్స్" ఉపయోగించి
మీ వైరింగ్ సమస్యల పరిష్కరించుకోండి

విచారణలకు ఆంధ్రప్రదేశ్‌లోని సోల్ అమ్మకపు ఏజంట్లకు వ్రాయండి:

ఓరియంటల్ ఏజన్సీస్

153 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఆం-ప్ర)
ఫోన్: 72789.

అన్ని జిల్లాలలోను, పట్టణములలోను సబ్ డీలర్లు కావలెను.

(SABA)



ఐ.హెచ్.పి. దట్టించబడిన కాంక్రీట్ పైపులు, 200 అడుగుల హెడ్ మరియు అంతకు మించిన ఒత్తిడులకు విడుదలనట్లు ప్రత్యేకంగా రూపొందించ బడినవి. హైడ్రోలిక్ వైర్‌ను ఉపయోగించుటవల్ల అత్యంత భద్రతను సాగే శక్తిని గలిగించును. ఈ ఈ పైపులను తోడించుటకు ఉపయోగించబడే రబ్బరు మీద దుట్టబడిన రింగులు, సాగే శక్తిని మరియు అత్యధిక ఒత్తిడికి నిలిచే గుణవంతమైన సీలును సమకూర్చుచున్నవి.

దీని పర్యవసానం, ఇదియే అసలైన సాగే శక్తిగల పైప్, పగలనిది మరియు సీటి పరపరా విమిత్తం ఉపయోగించబడే మరియే పైప్ కంటె బర్సు తక్కువయగు నట్టిది. జామ్‌నగర్, మిరాజ్, హైదరాబాద్‌ల వంటి....ప్రాజెక్టులకు సీటి సరపరా విమిత్తం ఇది విరివిగా వాడబడుచున్నది.



ది ఇండియన్ హ్యూమ్ పైప్ కం., లిమిటెడ్.
వాల్‌చంద్ గ్రూప్ సంస్థల కన్‌స్ట్రక్షన్ హౌస్, దిల్లార్ ఎస్టేట్ బొంబాయి - 1

సాత్పూరా థర్మల్ కేంద్రానికి 56 మిలియన్లడాలర్ల ఋణం

భోపాల్, మార్చి 18

మధ్యభారతంలో మిక్కిలి పెద్దదయిన సాత్పూరా శాంతివిద్యుత్కేంద్రము నిర్మాణము నిమిత్తము అమెరికా నుంచి 25.[illegible] మిలియన్ల డాలర్లు (రూ 11.25 కోట్లు) పొందనాలిగా భారతప్రభుత్వము-అమెరికాల మధ్య ఒక ఒప్పందము కుదిరింది- ఈ కేంద్రములో 2,00,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

ఇండియాలో అమెరికా రాయబారి శ్రీ జాన్ కెన్నెత్ గాల్‌బ్రైత్ తమ ప్రభుత్వము ఈ ప్రాజెక్టు రూపాయల్లో అయ్యే ఖర్చు భరించవలసిన పి-ఎల్-480 క్రింద రూ 14.8 కోట్ల ఋణం మంజూరుకు ఆమోదం తెలిపిందని ప్రకటించారు- ఫలితముగా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అమెరికా నుంచి మొత్తము 56.1 మిలియన్ డాలర్ల (రూ 33.8 కోట్లు) ఋణం లభించింది- ఈ ఋణ ఒప్పందముపై భారత ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ కె.ఎస్. మందర్ రావు అమెరికా తరపున అమెరికా రాయబారి సంతకాలు చేశారు.

శాసనమండలిలో ఖాళీ భర్తీ

శ్రీ కోట రామస్వామి నామినేషన్ ఒక్కటే దాఖలు

హైదరాబాద్, మార్చి 18

శ్రీ కొండూర్మన్న మృతివల్ల ఏర్పడిన ఖాళీనిమిత్తం జరుగనవలసిన రాష్ట్ర శాసనమండలి ఉపఎన్నికకు శ్రీ కోట రామస్వామి (శాంతిక్కడే) నామినేషను దాఖలు చేశారు. నిన్నటి నామినేషన్లకు తుది గడువు. మార్చి 14 మ్యూనిటీ, 18 ఉపసంహరణలకు గడువు.

శ్రీ కోట రామస్వామి మాజీ గోదావరి జిల్లాపరిషత్తు అధ్యక్షుడు. స్వర్గీయ కొండూర్మన్న పదవీ కాలము 1963 జూన్ 30 వరకూ ఉంది.

పాఠ్యపుస్తకాల ప్రచురణ

నిర్వహణకు కార్పొరేషన్ యేర్పాటుయ్యే సూచన

హైదరాబాదు, మార్చి 18

రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమయ్యే పాఠ్యపుస్తకాల ముద్రణ ప్రచురణ కార్యకలాపాల నిర్వహణ కార్యక్రమాన్ని స్వీకరించుటకై ఒక కార్పొరేషన్ ను యేర్పాటుచేసే ప్రతిపాదన ప్రభుత్వం దృష్టిలో వున్నదని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు మొన్న అసెంబ్లీలో విద్యాపద్దులపై జరిగిన చర్చకు సమాధానాలలో పేర్కొన్నారు. నేటి అసెంబ్లీ సమావేశంలో ఒక బిల్లును కూడా ప్రతిపాదించగలనన్నట్లు తెలిపారాయన.

బ్యాచులర్ క్వార్టర్సు అసోసియేషన్ యేర్పాటు

హైదరాబాద్, మార్చి 18

మొఘలీహామార్కెట్టు దాపులలోవున్న బ్యాచులర్సు క్వార్టర్సుకు చెందిన (యింట) కిరాయదార్లు నిన్న సమావేశమై బ్యాచులర్ క్వార్టర్సు అసోసియేషన్ పేరిట ఒక సంఘాన్ని నిర్మాణం చేయుటకు నిశ్చయించారు. తర్వాత సంఘ కార్యవర్గానికి జరిగిన యెన్నికలలో యీ క్రింది వారు ఎన్నికయినారు. అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు వి. నారాయణరెడ్డి, డా: మహ్మద్ అలీ, గౌరవ కార్యదర్శులు శ్రీయుతులు ఆనంద రావుపోట, ఆర్.వి- రంగారావు, ముంతాజ్, కోశాధికారి శ్రీ అబ్దుల్ సిద్దిక్.

కరణ కార్మిక బ్యాంకు అభివృద్ధి కార్యక్రమాలు

వాగోల్‌లో శ్రీ యం. భోజ్ రెడ్డిచే ప్రారంభం

హైదరాబాద్, మార్చి 18

హయాత్‌నగర్ సంస్థానానికి సమీపాన చెందిన వాగోల్ గ్రామములోని కరణ కార్మిక బ్యాంకు అధ్యక్షుడు నిర్వహించి సంకల్పించిన అభివృద్ధి కార్యక్రమాలకు హైదరాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షులు యం. భోజ్ రెడ్డి యిటీవల ప్రారంభోత్సవము చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభములో శ్రీ బాలకిష్టారెడ్డి స్వాగతోపన్యాసము చేశారు. హయాత్‌నగర్ పోలీస్ ఎడ్యుకేషన్ అధ్యక్షులు జరుపతలో మాట్లాడుతూ యీ కరణ కార్మిక బ్యాంకులో 15 మంది సభ్యులున్నారని యీ 15 మంది 10 మంది సభ్యత్వముగల 15 వర్గాలుగా విభజించబడ్డారని వీరు చేర్పేరు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తారని చెప్పారు.

హయాత్‌నగర్ సమితి అధ్యక్షుడు ఉపాధ్యక్షులు శ్రీయుతులు మధుసూదన రెడ్డి, రామయ్యగుప్త కూడ సభలో ప్రసంగించారు. శ్రీ భోజ్ రెడ్డి తమ ప్రసంగంలో దేశ రక్షణకయి జరిగే కృషికి దోహదం చేయవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భూముల సర్వే కార్యక్రమం

తెలంగాణాలోని 7 జిల్లాలలో సాగుతోందని అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 18

తెలంగాణా ప్రాంతానికి చెందిన యీ క్రింది 7 జిల్లాలలో భూముల సర్వే కార్యక్రమము చురుకుగా సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నిన్న అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియ చేశారు. సర్వే కార్యక్రమము అమలుజరుగుతున్న 7 జిల్లాలు యివి. నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, హైదరాబాదు, కరీంనగర్, వరంగల్. నిజామాబాద్-

యు. ఎస్. విధానంలో మార్పు లేదు

భారత దేశంలోని యు. ఎస్- రాయబారి స్పష్టీకరణ

భోపాల్, మార్చి 18

కాశ్మీర్ సమస్యపై ఇండియా పాకిస్థాన్‌లు ఒక అంగీకారానికి రావడానికై తమ ప్రభుత్వ విధానంలో ఎంతమాత్రం మార్పు చేశ పెట్టబడలేదని భారత దేశంలోని యు. ఎస్. రాయబారి కె. కె. గాల్‌బ్రైత్ తెలిపారు.

పత్రికా విలేకరులు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ తమ విధానక్రమ విధానంమారలేదన్నారు. కలకత్తాలో జరిగే ప్రస్తుత సంప్రదింపుల్లో ఉభయ విధివర్గాలు ఈ సమస్యా పరిష్కారానికై అన్ని మార్గాల పరిశీలించి చూడాలని తాము కోరుకున్నామని గాల్‌బ్రైత్ తెలిపారు.

కలకత్తాలో సంప్రదింపులు జరిగే సమయంలో తాము ఇక్కడ ఉండగలమని యు.ఎస్. రాయబారి తెలిపారు.

ఢిల్లీలోని తమ ఉద్యోగాన్ని వదలించి తిరిగి హార్వార్డ్ విశ్వవిద్యాలయంలో అధ్యాపక పదవిని తాము స్వీకరించదలచుకున్నామని గూడా గాల్‌బ్రైత్ తెలిపారు.

సైప్రస్ ఉపాధ్యక్షునిచే ఖిలాయ్ కర్మాగార సందర్శన

ఖిలాయి, మార్చి 18

సైప్రస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కుచ్చుక్ 13వ ఖిలాయి స్టీల్ వర్క్సును దర్శించారు. డా: కుచ్చుక్ వెంట ఆతని పత్నియు సైప్రస్ రక్షణమంత్రి సైప్రస్‌లోని ఇండియన్ హైకమీషనరు ఇక్కడికి వచ్చారు. వీరందరికి విమానాశ్రయంలో ఖిలాయి ఉక్కు కర్మాగారం మేనేజర్ స్వాగతము చెప్పారు-

రాజఘాటువద్ద శ్రీ చ్యవన్ ప్రార్థనలు

రక్షణమంత్రి 50వజన్మదినోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 18

కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ 50 నిన్న 50వ సంవత్సరము వచ్చింది. నిన్న ఉదయం శ్రీ చ్యవన్ సతీసమేతంగా రాజఘాట్ వెళ్ళి బాపూజీ సమాధి వద్ద అరగంటపేపు ప్రార్థనలు జరిపారు. మామూలుగానే ఆయన ఉదయం 8-30కు తన కార్యాలయానికి వెళ్ళి అక్కడి నుండి పార్లమెంటు భవనానికి వెళ్లారు.

యోగవ్యాయామవిద్యా ప్రదర్శనలు

రామచంద్రి రావుచే

రేపల్లె, మార్చి 18

విజయవాడ వాస్తవ్యులు శ్రీ వల్లగొండ రామచంద్రిరావు యిటీవల రేపల్లెలో అన్ని ఉన్నత పాఠశాలలలోను ధూళిపూడి, ఉల్లిపాలెం ఉన్నత పాఠశాలలలోను, 84 యోగాసనాలు, సూర్యనమస్కారాలు, 108 అంజనేయ నమస్కారాలు అన్ని రకాల ప్రాణాయామములు ప్రదర్శించారు. అన్ని సంస్థల వారు (116) రూపాయలతో సత్కరించారు.

మెసర్స్ కల్యాణ్ నారాయణ

ఉస్మాన్ గంజ్ అండ్ కమీషన్ ఎజంటు
ఫోన్ నెం 4412
హైదరాబాద్, మార్చి 18
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోలు)	గరిష్ఠం	కనిష్ఠం
పొలాకులియ్యం	49-00	46-50
గుళ్లలు	61-00	59-00
కె.వి సెంబర్లు	60-00	58-00
దొడ్డులియ్యం	49-00	49-00
జనగి	47-00	49-00
జానకాలాలు	49-00	52-00
బంగారుతీగెలు	62-00	64-00
గొట్టెలియ్యం	44 00	48-00
24 సెంబర్లు	63-00	66-00
ఎస్.కె.కె.లియ్యం	65-00	67-00
కొత్తసెంబర్లు	52-00	60-00
పాతసెంబర్లు	64-00	77-00
కుసుమలియ్యం	57-00	59-00
పచ్చబొన్నలు	81-00	82-00
తప్పిబొన్నలు	27-00	30-00
తెల్లబొన్నలు	38-00	41-00
పసుపు	120-00	124-00
కందులు పెద్దవి	52-00	55-00
కందులు చిన్నవి	43-00	45-00
మినుములు	58-00	61-50
సెనగలు	42-00	43-00
పెసలు	40-00	42-50
ఉలవలు	24-00	27-00
తెల్లం	53-00	62-00
మిరపకాయలు	106-00	285-00
చింతపండు	48-00	70-00
పల్లిగడ్డ	18.00	22-00
యెల్లిగడ్డ	50-00	68-00
తెల్లనువ్వులు	85-00	105-00
ఆముదాలు	58-00	62-00
ధనియాలు	52-00	65-00
కుసుమలు	44-00	46-00
ఇలాకిపల్కు పెద్దది	88-00	90-00
ఇలాకిపల్కు నం: 16	64-00	67-00
జన్నిగోధుమలు	56-00	65-00
కర్ణకిగోధుమలు	50-00	58-00
పత్తిగింజలు	85-00	86-00
కందిపప్పు పెద్దది	68-00	70-00
కందిపప్పు చిన్నది.	60-00	62-00
సెనగపప్పు	52-00	54-00
మినుపపప్పు	86-00	90-00
పెసరపప్పు	60-00	68-00
శల్కుమాకె 10 కిలో	15-25	16-21
కల్కిపిండి	28-00	28-12
అనుములు	86-00	88-00

వరంగల్ హెడ్ పోస్టాఫీసు

స్వంత భవనాలలోకి తరలింపు

వరంగల్, మార్చి 18

వరంగల్ పోస్టల్ డివిజన్‌లో 1968-64 సంవత్సరములో మాతృవుగా బాలుగు సబ్ పోస్టాఫీసులు. 84 బ్రాంచి పోస్టాఫీసులు తెరువనున్నటుల అధికార పూర్వకముగా నేడు తెలియవచ్చింది-

గత సోమవారముతోటి రు. 1.10 లక్షలతో నిర్మించిన వరంగల్ పోస్టు భవనాలలోకి పోస్టాఫీసుమార్చబడింది.

ఇదివరకే సంవత్సరంలో 100 బ్రాంచి పోస్టాఫీసులు, ఖమ్మం, కరీంనగరం మరియు వరంగల్ జిల్లాలలో ప్రారంభించ బడనున్నటుల తపాలా శాఖాధికారి ద్వారా తెలుస్తున్నది. మూడవపక్షాలకు శాఖలలో హన్మకొండ హెడ్ పోస్టాఫీసు విస్తరణ. పోస్టల్ సిబ్బందికి నివాస గృహనిర్మాణము మొదలగునవి చేపట్టే ప్రతిపాదనలూ ఒకటుందని వారుతెలిపారు.

భారత ఉపరాష్ట్రపతి

ఐక్యఅరబ్ రిపబ్లిక్ సందర్శన

న్యూఢిల్లీ, మార్చి 18

భారత ఉపరాష్ట్రపతి డా: జాకీర్ హుసేన్ వచ్చేనెల మొదట్లో ఐక్య అరబ్ రిపబ్లిక్‌ను సందర్శించ గలరని నిన్న యిక్కడికి తెలియ వచ్చింది. ఉపరాష్ట్రపతి యీ దేశాలలో జరుపనున్న పర్యటనను గురించి త్వరలో అధికార ప్రకటన వెలువడ గలదని చెప్పబడుతున్నది.

ప్రయివేటు రంగంలో బొగ్గు పరిశ్రమకు అదనపు సహాయం

న్యూఢిల్లీ, మార్చి 18

దేశంలో అప్పులుఇచ్చే సంస్థలు ప్రయివేటు రంగంలో బొగ్గుపరిశ్రమకు అప్పులుఇచ్చే విషయంలో పాక్షికముగా వామీ ఇవ్వడానికిగాను కేంద్ర ప్రభుత్వము ఒక ప్రత్యేక పథకం రూపొందించ నున్నదనీ, ఈ పథకం మూలముగా బొగ్గు పరిశ్రమకు అప్పులుఇచ్చే సంస్థల నుంచి ఇంకా ఎక్కువ అప్పులు అందగలవనీ, భారతప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనలో తెల్పనున్నది.

ఇరవకు సంబంధించిన వివరాలు కావలసినవారు ఇనరల్ మేనేజర్ రిసైనాన్సు కార్పొరేషన్ ఫర్ ఇండస్ట్రీ లిమిటెడ్, కింగ్స్‌వే బిల్డింగ్, బొంబాయి-1 అన్న చిరునామాకు వ్రాసి తెలుసుకోవచ్చును.

శ్రీ ఆంధ్రోన్నిగేవి మెసేసెస్

కాంబోడియాలో భారతరాయబారిగా నియామకం

న్యూఢిల్లీ, మార్చి 18

కాక్ ప్రాన్సిస్కోలో భారత కౌన్సిల్ జనరల్‌గా వ్యవహరించిన శ్రీ ఆంధ్రోన్నిగేవి మెసేసెస్ కాంబోడియాలో భారత రాయబారిగా నియమితులైనారు. వచ్చేనెలలో ఆయన బాధ్యతలను స్వీకరించగలరని తెలుస్తున్నది.

వేలం ప్రకటన

తేది. 1-2-1968

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయుట మనగా యీ దిగువ వివరించబడిన కలపవేలము గవర్నమెంటు టింబర్ డిపో జిన్నారంలో తేది 18వ మార్చి 1968 మొదలుకొని మరియు అవసరమైనచో, తదుపరి కాలములో సమయము మార్చి 18వ తారీఖు 1968 మధ్యాహ్నము రెండు గంటలనుండి, తరువాత దినములలో ప్రొద్దుట 10 గంటల నుండి వేలము జరుపబడును.

క్రమ సంఖ్య	వేలము వేయు స్థలం	కర్ఱ వివరం	వేలం తేది.
1.	2.	3.	4.
1.	గవర్నమెంటుటింబర్ డిపో జిన్నారం.	1. 70,000 ఘ. అ. రౌండు లేక్ కర్ఱ.	18-3-1968
		2. 1,80,000 ఘ. అ. అన్ పౌండ్ లేక్ కర్ఱ.	
		3. 800 ఘ. అ. లేక్ పైన్ కర్ఱ.	
		4. 2000 ఘ.అ. లేక్ రివర్స్.	
		5. 500 ఘ. అ. ఇతర రకపు కర్ఱ.	
		6. 2,00,000 ఘ. అ. లేక్ వరాటా	
		7. 800 లారీల కర్ఱ పాట్టు	
2.	గవర్నమెంటు సబ్ టింబర్ డిపో మంచిర్యాల	1. 106.7 ఘ.అ. లేక్ సౌండ్ కర్ఱ	20-3-1968 11 గం: ప్రొద్దుట.
		2. 979.0 ఘ. అ. లేక్ అన్ పౌండ్ కర్ఱ	

ఇట్లు
ఎ. కె. మాథూర్
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
మంచిర్యాల, ఆం-ప్ర.





అయిదేళ్ళ బాల సంగీతజ్ఞుడు

మన స్టేట్, మార్చి 18

ఆదిలాబాద్ జిల్లాకు అనేకులని ప్రశంసలు పొందిన పరిధి తన స్వకీయతకు ఆశ్చర్యము కలిగిస్తూంది. ఈ బాలుడు రెండేళ్ళ వయసులోనే సంగీత పరికరాలు వాయించడము మొదలు పెట్టాడు. అయిదేళ్ళ వయసు వచ్చేసరికి సంగీత గీతములు చదవగలుగుతున్నాడు. ఈ బాలుడు ఇప్పుడు సంగీతపాఠశాలలో చదువుకుంటున్నాడు.

నేడే చూడండి

గృహస్థి (మూవీ) జెమినీ (తమిళ) పిక్చర్

ప్యాలెస్ (హైదరాబాద్) అజంతా (సికింద్రాబాద్)

ప్రతిరోజు 3 ఆటలు: 8-30, 6-30, 9-30

సికింద్రాబాద్ అజంతాటాకీసులో స్త్రీలకు ప్రత్యేక వసతి

20 వ సంయుక్త వారం

జయంతి పిక్చర్స్ వారి

శ్రీ కృష్ణార్జున యుద్ధము

(తెలుగు)

ప్రభాత్ - హైదరాబాద్ 8 ఆటలు: 2-45, 6-15, 9-45

ప్యారడైజ్ - సికింద్రాబాద్ ఆటలు: 6-30, 9-45

—విజయ విడుదల

10 వ సంయుక్త వారం

కాపిటల్ పిక్చర్స్:

వాల్మీకి

(తెలుగు)

దర్శకత్వం సి. ఎస్. రావు

సంగీతం: ఘంటసాల

సాగర్ - హైదరాబాద్

సెలెక్టు - బొల్లారమ్.

ఆటలు: 8-00, 6-15, 9-30.

—ఈస్టిండియా విడుదల.

4 వ సంయుక్త వారం:

వచ్చే శనివారం:

సవతి కొడుకు

(తెలుగు)

దర్శకత్వం: వైకె. రంగారావు. సంగీతం: టి. వి. రాజు & పి హెచ్. సత్యం.

తారా: ఎస్. టి. రామారావు, గుమ్మడి, రేలంగి, పి. ఎస్. ఆర్. జానకి, గిరిజ, శాంతి, హేమలత, బేబి. బాలకృష్ణ, రంగరావు.

దిల్ షాద్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 8-00, 6-15, 9-30. గం.

2 వ వారం: మార్కండేయ - వరంగల్.

—ఎస్. ఎస్. ఎ. పి. విడుదల.

రేపు సా॥ 2-30 గం. గొప్ప విడుదల

"పవిత్ర ప్రేమ"

తారా: పద్మిని, బి. సరోజ, జెమినిగణేశన్, శివాజీగణేశన్

కమల్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

వీరజాతికి నిలయం లధక్

పాశ్చాత్య బ్రిటిష్ యాత్రికుడు మూర్ గారు 1820లో కాశ్మీరు నప్పుడు కాశ్మీరు పాలకుడు రాజా ఆదినబెగ్ అప్పటిలధక్ రాజు ఆదినబెగ్ కు రకరకాల వస్తువులను బహుమానించారు. అలా బహుమానించిన వాటిలో చాకు, కత్తెర, కుపాకీలున్నాయి. లధక్ రాజు చాకు, కత్తెర, బహుమతులుగా స్వీకరించారు. కే అర్థం చేసుకోనప్పుడు పొద్దుడైన గానాను తుపాకి ఎలా స్వీకరించాడా అని ఆశ్చర్యం కలుగుతుంది. అహింసావాది అయిన ఆ రాజు హింసకు పురికొలిపే తుపాకిని తీసుకున్నాడు?

దానిని గురించి ఆశ్చర్యపడకుండా చేసే లేదు. లధక్ లో బౌద్ధమతం అక్కడి ప్రజల పూర్వపు సిద్ధాంతాలను యథాతథంగా పుచ్చివేసింది. లధక్ వ్యవహారాలు నిపుణుడు డాక్టర్ ఫ్రాంకే ఒకచోట అన్నారు. ఒకప్పుడు పెద్ద సామ్రాజ్యంగా వర్ధిల్లిన లధక్ మంచి సైన్యాలు లేకుండా మనుగడ కొనసాగించ గలిగింది. అక్కడి ప్రజలలో యుద్ధ నైపుణ్యం వుంటే మంచి సైన్యం తయారయి వుండేది.

మూడు విశిష్టమైన తెగలకు చెందిన ప్రజల లక్షణాలు లధక్ ప్రజలలో జీర్ణించి వున్నాయి. మొదటి రెండు తెగలు అర్యుల ప్రతినిధులు, గిల్గిట్ లోని దార్దులు, ఉత్తర భారతంలోని మోన్పుప్రాచీనకాలంలోనే లధక్ లో నివాసమేర్పరుచుకున్నారు. మూడవ జాతి మంగోలియనులు, సంఖ్యాబలం కూడా వారిదే కావచ్చు.

భారతీయులలో కల్లా సైనిక జాతి లక్షణాలు దార్దులలో విశేషంగా వున్నాయని పెంగారోదేవిస్ అన్నారు. వారి సంబంధించిన ప్రాచీన శిలాశాసనాలు వారి రాజభవనాలు, మృగయా వినోదపు పద్ధతులు, విల్లు, బాణములు, విలువిద్యలో వారి నేర్పరితనాలను చాటుతున్నాయి. లధక్ లో ప్రాచీనకాలంలోని నివాసమేర్పరుచుకున్న దార్దులు పోరాటశక్తి ధైర్యసాహసాలు ప్రాచీన శిథిలాలనుబట్టి తెలుస్తున్నది.

లధక్ లోని మంగోలులను మాత్రం కేవలం తీవ్రపోరేయడానికి వీలులేదు. వారు దృఢకాయులు, సైనిక లక్షణాలు కలవారూ. శాంతిప్రియులూ కాకుతత్వం, దేశదిమ్మరి తనం, అశ్వాలు, మంగోలుల లక్షణాలను పుణికిపుచ్చుకున్న మిశ్రమజాతివారూ అందింది.

సైనికులను ప్రకటించిన ఖ్యాతి

క్రీస్తువెనుక 8వ శతాబ్దాలో సైనికులు లధక్ మీద దండయాత్రలు చేసినప్పుడు, ఆ ప్రాంతం చిన్నచిన్న పాలనా రాజ్యాలతో కూడి వుండేది పరుగులుతీయలేనివిధంగా కూడా పురుషులలో సగం మంది విల్లు చేతబూని తమ గ్రామాలకు కాపలా వుండేవారట. మిగిలిన సగం మంది పొలం పనులు చూచేవారట. సైనికులు దండయాత్రకు వెళ్ళినప్పుడు లెహ్, కాశ్మీర్, బాల్టిస్థాన్ లలోని ప్రజలు తమ్ముడు తీవ్రంగా ప్రతిఘటించారట.

అయినప్పటికీ, క్రీ. శ. 759లో సైనికులు యాత్రికుడు ఊఖూంగ్ కాశ్మీరులో ప్రవేశించినప్పుడు, బుద్ధుడు లక్షణాలు పరిపాలన నడపసాగింది.

లధక్ రాజుల వంశవృక్షాలను పరిశీలిస్తే క్రీస్తు తర్వాత 10వ శతాబ్దిలో పరిపాలించిన స్కిమిడ్-ఇదే-పగిమాంగాన్ ఆధునాతన పశ్చిమ టిబెట్ లో చాలా భాగాన్ని ఆయించాడని తెలుస్తుంది. ఈ రాజుల కాలంలోనే లాహోర్, స్పిటిని లధక్ లో చేర్పటం జరిగి దరి మనం వింటాము. బాగా నిర్వచించబడిన సరిహద్దు

టిబెట్ తోలధక్ కున్న సరిహద్దు విషయం బాగా తెలిసింది. క్రీస్తు తర్వాత 10వ శతాబ్దాలో గూగా అది సంప్రదాయాలను అనుసరించి వుండి అలా గుర్తించబడింది. స్కిమిడ్-ఇదే-పగిమాంగాన్ తన రాజ్యాన్ని తన ముగ్గురు కుమారులకు పంచిపెట్టినప్పుడు జోతలానుంచి రూడక్ వరకు లధక్ ను ఆయన పెద్దకుమారునికి యివ్వటమే ఈ విషయాన్ని రుజువుచేస్తుంది. రూడక్ ఆలాలంలో లేలో చేరువుండేది. చూగాన్ టిబెట్ తో లధక్ సరిహద్దు అదేవిధంగా కాశ్మీరు, మ్యూపుల లో మనవబడినట్లు ప్రస్తుత భారత వాదానికి అనుగుణంగానే వున్నది.

అయితే తమ్ముళ్ళు అన్నగారికి కొంత కప్పం చెల్లిస్తుండేవారని తెలుస్తున్నదని డాక్టర్ ఫ్రాంకే చెప్పాడు కారణం "స్కమిడ్-ఇదే పగిమాంగాన్ రాజ్యం అంతటిమీద తమకు అధికారముందని" తే రాజులు చెబుతూ వచ్చారు. అధునాతన పశ్చిమ టిబెట్ లో చాలా భాగాలు ఆ రాజ్యంలో చేరి వుండేవి.

పగిమాంగాన్, ఆతని రాజ్యం విషయం అంటుంటుకాం. క్రీస్తుతర్వాత 12వ శతాబ్దంలో లధక్ రాజు కులూ మీద దండయాత్ర జరిపాడు. "సైలాల శిఖరంమీది మంచుదిబ్బలు కరగనంతకాలం, లేదా మానసరోవర్ సరస్సు ఎండనంతకాలం" లధక్ కు కప్పం చెల్లించటానికి ఆ ప్రాంతపు ఆధిపతి ఒప్పుకున్నారు.

లార్ యుద్ధం

14వ శతాబ్దములో టర్కులు రండయాత్ర జరపటంలో సంభవించిన "గొప్ప అలజడి" సమయంలో లధక్ రాజకుమారుడు, రిన్ చన్, తోడిలారు యివతలప్రక్కగా కాశ్మీర్ లోయలోకి ప్రవేశించారు. లార్ యుద్ధంలో గెలిచి రిన్ చన్ కాశ్మీర్ కు రాజయ్యాడు. అప్పుడు ఇస్లాము పుచ్చుకున్నాడు. పదరుద్దీన్ పేరుతో పాలించాడు. అవిధంగా ఆయన కాశ్మీర్ కు మొదటి మహమ్మదీయ ప్రభువయ్యాడు.

శ్రీ ఆర్. కె. కాక్

16వ శతాబ్దంలో మధ్య ఆసియా నుంచి టర్కులు లధక్ పై దండెత్తారు. అయితే వారు వెనక్కు తగ్గవలసివచ్చింది. 17వ శతాబ్దంలో వారు తిరిగి "లామాల దేశం" పై దండెత్తారు. లధకీలు వారి పరాజయాలను, వద్దెళ్ళను లాక్కున్నారు. వారిమీద పూర్తి విజయం సాధించారు.

పాలవాన్ చక్రవర్తి ఒకసారి లధక్ ను జయించాలని ప్రయత్నించాడు. పర్వతాల ద్వారా 16 రోజుల ఆపాటు ప్రయాణము సాగించి ముగలాయీ సైన్యము ఒక కోటను ముట్టడించి పట్టుకుందని, ఔరంగజేబ్ చక్రవర్తితో గూడా కాశ్మీర్ కు వెళ్ళిన ఫ్రెంచి యాత్రికుడు బెర్నియర్ చెప్పినదాన్ని బట్టి తెలుస్తున్నది. అయితే సైనికుల నాయకత్వమువహించిన కాశ్మీర్ గవర్నరు మంచును చూచి భయపడి వెనక్కు తగ్గాడు. కానీ కొత్తగా పట్టుకోబడిన కోటలో ఆయన ఒక సేనా బృందాన్ని వుంచాడు. "శత్రువును చూచి భయపడో, లేదా ఆహార పదార్థాల కొరతవల్లనో ఆ సేనా బృందముగూడా అకస్మాత్తుగా ఆ కోటను ఖాళీచేసి వచ్చేసింది

జహాంగీర్ చక్రవర్తి ఉత్తరపుల ప్రకారము కాశ్మీర్ లోని అప్పటి మొగలాయీ గవర్నరు పెద్దసైన్యముతో లధక్ లోకి ప్రవేశించాడని అబ్దుల్ హమీద్ లాహోరీ రచించిన బాద్షా నామామన్నట్టి తెలుస్తుంది. ఆ పర్వతభూమిలో ప్రవేశించి అతను చేత సైన్యంగా కృషిచేసినప్పటికీ అతనికి విజయం సమకూడలేదు. పైగా "ఎంతో కష్టంతో, గొప్ప నష్టంతో" అతను వెనక్కు తగ్గాల్సివచ్చింది. పదమూడు పటికీ ఇరువైపులలో ఎవరూ కూడా ఒక్క తుపాకీ కూడా పేల్చకుండానే ఒకరివ్వందానికి వచ్చారు. 1664 లో శ్రీనగర్ లో ఔరంగజేబు చక్రవర్తికి లధక్ రాజు పంపిన రాయబారులకు మధ్య సంప్రదింపులు జరిగాయి. వాటి ఫలితముగా లధక్ ఇండియా పార్వభౌమాధికారాన్ని గుర్తించింది.

17వ శతాబ్దము ద్వితీయార్ధ భాగం నుంచి లధకు రాజవంశము క్షీణించడము ప్రారంభమైంది. ఈ కాలములో మంగోలియన్లు, టిబెట్ సైనికులు ఒకసారి లధక్ పై జరిపేశారు 1834లో ఔరంగజేబు చక్రవర్తితో చేసుకొన్న ఒప్పందాన్ని పురస్కరించుకొని సహాయము పంపవలసిందిగా లధకు రాజు కోరినమీదట కాశ్మీరము నుంచిమొగలాయీ సైన్యాలు వచ్చి ఆదుకొన్నాయి. వీరిసహాయముతో లధక్ ప్రజలు మంగోలియన్లు, టిబెటన్లు జరిపిన దాడిని తిప్పికొట్టారు.

టిబెట్టులో ఒప్పందం

మొగలాయీ సైన్యాలు లధక్ నుంచి ఉపసంహరించుకొన్నాక మంగోలియను- టిబెటన్ సైన్యం మళ్ళీ వచ్చి పడింది. అయితే ఈ సమయంలో టిబెట్, లధక్ ల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఫలితంగా "మిన్నార్ అనే ఒక్క గ్రామం మినహాగా మిగతా పశ్చిమటిబెట్ పై తనకుగల అధికారాలను, హక్కులను లధక్ వదులుకొంది. ఈ ఒప్పందము మూలముగా ఫ్రాంతోక్ (డాక్) వద్దగల ఫ్రాంతాగు సరిహద్దుగా నిర్ణయించబడింది. ఈ ఒప్పందము మూలముగా అంతకు పూర్వము క్రీస్తుతర్వాత 10 వ శతాబ్దములోగానే 17 వ శతాబ్దములో లాగానే 17 వ శతాబ్దములో వ్రాయనిస్థమైన సరిహద్దుదాన్ చోకోకు తూర్పుగా ఉంటూవచ్చిందని స్పష్టం అవుతోంది.

19 వ శతాబ్దపు ప్రథమార్ధ భాగములో అప్పటి సిక్కు పాలుంత రాజైనసుబాల్ సింగ్ లధక్ ను భారత దేశములో చేర్చి వేయడముతో ఆ తర్వాత నూరు సంవత్సరాల వరకు లధక్ ప్రజల కార్య ప్రకాపాలు క్రమముగా నన్నగిల్లాయి.

కాని 1947లో పాకిస్తాన్ దోపిడీ మూకలు గిల్గిట్, బాల్టిస్తాన్ లు తమ వశమయ్యాక లధక్ పైకి వచ్చి పడినప్పుడు లధక్ లోని యువకులు వెంటనే ఒక ప్రత్యేక సైన్యంగా ఏర్పడి దురాక్రమణదారులతో వీరోచితంగా పోరాడారు, అంతేకాదు మొన్న మొన్న 1962 అక్టోబరులో తమ మాతృభూమిపై సైనికులు దాడి జరిపినప్పుడు భారతసైనికులతో కలిసి శత్రువులతో పోరాడిన లధక్ ప్రజా సైన్యానికి చెందిన ఒకజాన్లు తమవీరజాతి లక్షణాలను ప్రదర్శించారు. అసామాన్యమైన కష్టాలను భరించగల అమిత సహనం వారి శక్తి కన్పించింది.

కొండలు, గుట్టలు, వంకలు వందని బంజరు భూములుగల దేశంలో నివసించే ఈ లధక్ ప్రజలు దిరకతరము కష్టాలు అనుభవించడంచేత శరీరం గట్టపడి అమితదృఢకాయులయ్యారు. వీరు శత్రువులైతే మంచు కురుస్తున్న రాత్రివేళ కటికనేలమీద, రాతి నేల మీద పడుకుని ముక్కుయిలా తీసుకొనే ముడుచుకొని పడుకొని మళ్ళముగా విడిదోగలరు. వారి సహనము అటువంటిది.

వాస్తవము చెప్పాలంటే గతములో లధకులు స్థిరముగా ఉండే సైన్యము ఏదీ లేదని చెప్పవచ్చు. క్రీ.శ.18 శతాబ్దములో రాజైన పేన్ గేనాం గ్యాల్ మొదటిసారిగా లధక్ ప్రజలకు తుపాకులు అందచేశారు. ఇక అప్పటినుంచి ఇంటికొక తుపాకీ, ఇంకమందుగుండు, యుద్ధంవస్తే ఉపయోగించడానికిగాను సిద్ధంగా ఉంచడం ఆచారమైంది. పిలుపు రాగానే ప్రతి ఇంటినుంచి ఒక లధక్ వీరుడు ఒకతుపాకీ, నెల రోజులకు సరిపడేగ్రాసం, ఒకటి రెండు దుస్తులు, బుజానవేసుకొని కదనరంగానికి కదలి వెళ్ళేవాడు.

1841లో గులాబ్ సింగ్ సేనానాయకుడు వజీర్ జోర్వార్ పశ్చిమటిబెట్టు పైకి దండు వెళ్ళినప్పుడు ఆతని సైన్యములో అధికశాతం భాగ్యకులు లధకీయులే. వారికి నోనోసోడ్నామ్ నాయకత్వం వహించాడు.

1905లో రష్యా జపాన్లమధ్య యుద్ధము జరిగినప్పుడు యుద్ధ రంగములో తన వలుగురు కొడుకులు మరణించగా ఒక జపాను వీరమాత దుఃఖిస్తూ కూర్చున్నదట. ఆమె దుఃఖించింది తన వలుగురు కొడుకులు మరణించారనికాదు యుద్ధ రంగానికి పంపేందుకు ఆయిదవ కుమారుడు లేకపోయాడే అని,

వీరజాతివంటే అతిశయోక్తి మరిపూర్వకాలములో లధక్ కుమారులు ప్రదర్శించిన ధైర్యసాహసాలు ఈనాటికి లధకులేకథలలోనూ, గేయాలలోనూ ప్రస్ఫుటం అవుతున్నాయి. ప్రమాదపరిస్థితి సర్వదిలే బౌద్ధ మత గురువులైన లామాలు సయితం తమ కాషాయ వస్త్రాలు త్యజించి ఆయుధాలు చేపట్టేవారట. లధక్ జాతి శౌర్య ప్రతాపాల నిరూపణకు ఇంతకంటే వేరే ఉదాహరణలు అవసరం లేకపోవచ్చు!

కిర్ఘీజియాలో సువాసన పొగాకు ఉత్పత్తి

పుంజీ, మార్చి 18

కిర్ఘీజియాలో తయారవుతున్న సువాసనపొగాకుకు ప్రపంచమార్కెటులో" మంచిపేరుంది. ఈ పొగాకు ఉత్పత్తి రాజీలేనిదిగా సంవత్సరాలలో మూడురెట్లు ఎక్కువచేయబడుతుంది సమర్థ్య అసియారిపబ్లిక్ లో దక్షిణ పొగాకుపండే పెద్ద ప్రభుత్వక్షేత్రం ఈ రకం పొగాకు కిర్ఘీజియాన్ రకంగా స్థపించబడింది. గడచిన మూడేళ్ళలోనూ రైతులు యీ పొగాకు రాబడిని హెక్టర్ ఒక్కంటికి సగటున వాలుగైదు సెంట్నర్లు ఎక్కువదేశారు- ఆధునిక యంత్ర సామాగ్రిని వినియోగించి యీ పంట పొగుడో శ్రమశక్తిని 1963 కల్లా సగానికి తగ్గించడానికి వారు ప్రయత్నిస్తున్నారు-

భారత రైలుమార్గాలకు బ్రిటన్ నుంచి పరికరాలు

లండన్, మార్చి 18

ఇన్సులేటెడ్ కాలెండర్ కేబుల్స్ లిమిటెడ్ కు పౌ 25,00,000లు విలువ కరంట్ కు భారత రైల్వే మండలి నుంచి లభించినది ఇవి మూడు కంట్రాక్టులు భారత దేశంలోని మూడు రైలు మార్గాలలో 410 మార్గములో విద్యుత్ రైళ్ళు నడుపవలాడికి అవసరమయ్యే పరికరములను ఈ కంట్రాక్టుల ప్రకారం సప్లయ్ చేస్తారు.

ఈ పనులకు అవసరమయ్యే భారత ఇంజనీర్లకు బ్రిటన్ లో శిక్షణ ఇస్తారు భారతీయ కార్మికులు చాలా మందిని పనిలో నియమిస్తారు. 50 సంవత్సరాలుగా ఈ బ్రిటిష్ సంస్థ భారత దేశంలో పనులను జరిపిస్తున్నది.

కొత్తరకం రియాక్టర్ నుంచి విద్యుచ్ఛక్తి

కరంబర్గ్ విండ్ స్కేల్ లోని అణ్వాస్త్రగాస్ కూల్డు రియాక్టరు నుంచి జాతీయ గ్రిడ్ కు విద్యుచ్ఛక్తి సప్లయ్ అవుతున్నదని యునైటెడ్ కింగ్డం అణుశక్తి పరిశ్రమ ప్రకటించింది.

బ్రిటన్ లో కొత్తగా నిర్మించబడుతున్న ఎనిమిది అణు విద్యుత్ కేంద్రాలలోని 1968 నాటికి 6,000 మెగావాట్ల విద్యుచ్ఛక్తి సప్లయ్ అవుతుందని అంచనా.

సమితికి బ్రిటన్ విరాళాలు

లండన్, మార్చి 18

అభివృద్ధి రాజ్యాల సమితికి, సమితి అనుబంధ సంస్థలకు అమెరికా ఇచ్చే విరాళాల తరువాత బ్రిటన్ ఇచ్చే విరాళములే ఎక్కువ. సమితి సంకల్పించిన విస్తృత సాంకేతిక సహాయ కార్యక్రమానికి బ్రిటన్ చాలా ఎక్కువ విరాళం ఇస్తున్నది. ఈమేడు పౌ 85,00,000ల విరాళం ఇచ్చినది.

ఆకలి నివారణకార్యక్రమానికి కూడా చాలా విరాళాలు ఇస్తున్నది బ్రిటన్ టాంగనియికా, కెన్యాలకు సహాయం అందచేస్తున్నారు.

భారత దేశం కోసం విరాళాలను కెమైకల్, గ్లాస్గో, క్లైడ్ వారి విరాళాలు సేకరించుకున్నవి.

అమెరికన్ సోవియట్ మైత్రీ సంఘ 20 వ వార్షికోత్సవం

కృశ్చేవ్ అభినందనలు

మాస్కో, మార్చి 18

అమెరికన్-సోవియట్ మైత్రీ సంఘం 20వ వార్షికోత్సవ మహోత్సవ న్యూయార్క్ లో మార్చి 8వతేదీన జరిగింది. ఈ సందర్భంగా సోవియట్ ప్రధాన మంత్రి నికితా కృశ్చేవ్ ఒక అభినందన సందేశం పంపించారు.

"సంఘం సోవియట్ అమెరికన్ ప్రజలమధ్య మైత్రిని పెంపొందించడానికి, ప్రపంచంలో శాంతిని పరిరక్షించడానికి సర్వదా కృషిచేస్తూ వచ్చింది, కృషిచేస్తూంది" అని యీ సందేశంలో నొక్కివక్కాణించి ఉంది. కృశ్చేవ్ యింకా ఇలా ప్రకటించారు. "శాంతి వ్యతిరేకమైన శక్తులు మన చేతుల ప్రజలమధ్యగల మైత్రి సంబంధాన్ని భగ్నపరిచేందుకు ప్రయత్నిస్తూ సోవియట్ అమెరికన్ ప్రజల మధ్య అడ్డుగోడను నిర్మిస్తున్న యీ సమయంలో యీ సంఘం కృషి ప్రత్యేక ప్రాముఖ్యం సంతరించుకుంటుంది."

"అమెరికన్ పౌరులకూ సోవియట్ పౌరులకూ మధ్య స్నేహసంబంధాలను పెంపొందించే లక్ష్యంతో" చేసే కృషిలో యీ సంఘానికి విజయం కలుగాలని కృశ్చేవ్ ఆశాంక్షించారు.

మాజీ రాష్ట్రపతికి మహిళల జోహార్లు

ఆంధ్ర యువతీమండలిలో జరిగిన సమావేశంలో

హైదరాబాదు, మార్చి 18

మాజీ రాష్ట్రపతి శ్రీ రాజేంద్ర ప్రసాద్ గారి వి ద్యా ణ ము న కు సంతాపం తెలుపుటకై యిక్కడి ఆంధ్ర యువతీమండలిలో యీ నెల 8 వ తేదీ సాయంకాలం సమావేశము జరుపబడినది. అందు ఈ దిగువ విధము తీర్మానమునుచేసి ఆయనకు జోహారు లర్పించిరి.

స్వాతంత్ర్యోద్యమవీరుడును, మహాత్మాగాంధీ ప్రియులకు యీయుడును, మాజీ భారత రిపబ్లిక్ అధ్యక్షుడును అగు డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారి ఆకస్మిక మరణము ఈ సభవారికి తీరని సంతాపమును కలిగించినది. వారి నిరాడంబరత్వము, సరళ హృదయము దేశాభిమానము, భగవద్భక్తి, సైనిక స్థాయి, అనన్య సామాన్యములు. వారి మరణముచే దేశమునకు కలిగినలోటు అపారము.

వారికి ఈ సభవారు జోహారులర్పించుచున్నారు. వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని భగవదర్పితుని ప్రార్థించుచున్నారు

వారి కుటుంబమునకు ఈ సభవారు తమ సానుభూతిని తెలుపుచున్నారు.

వరంగల్ లో నీటి ఎద్దడి

వరంగల్, మార్చి 18

గత రెండు రోజులనుండి వరంగల్ నగరంలో నీటిఎద్దడి చాలా తీవ్రతరగా యున్నది. దీనికి కారణం అధికముగా వేసిన పైపులైన్ మిస్సింగుఫేజ్ ను పబ్లిక్ హెల్త్ వర్క్స్ వద్ద కనెక్షను చేసినందువలన అది సరిగా లేకపోయినందున మేస్సిమమ్ లెవల్ మిస్సింగుఫేజ్ కు రావలసిన జరుగుతూందని పురపాలక సంఘ కార్యనిర్వహణాధికారి శ్రీ రామకృష్ణయ్యచౌదరిగారు అన్నారు. ఈ ఇబ్బంది సుమారు ఒక వారం రోజుల వరకు ఉంటుందనేశారాన్ని వారు వ్యక్తంచేశారు కూడా.

వరంగల్ లో ప్రస్తుతం ఉన్నవారి కంటే అనగా నీటి సరఫరా స్తోమతు సమకూరించి ఇన్వలసిన సర్వీసు కనెక్షన్లకంటె రెండింతలు ఇవ్వటంవల్ల నీటిఎద్దడి నగరంలో తీవ్రతరమయినదని తెల్పబడుతున్నది. ఈ సర్వీసుకనెక్షన్లను ఇవ్వవద్దని గతజూలైలో పురపాలక సంఘాల మంత్రి శ్రీ అలపాటి వారు వరంగల్ నగరానికి వచ్చి నప్పుడు పురపాలక సంఘానికి తాకీదు చేసినా తిరిగి 100 కనెక్షన్లు ఇవ్వబడినవని తెలుపబడుతున్నది. రాజకీయ ప్రాబల్యమువలన వత్తిడివేసి ఈ సర్వీసు కనెక్షన్లను సరఫరాచేసినట్టు కొంత అభూతం కలిగిందని భావించబడుతున్నది.

శ్రీ చింతకుంట రంగారెడ్డి

పాలనసరఫరా సహకార సంఘ అధ్యక్షులుగా నియామకం

వరంగల్, మార్చి 18

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వారి వరంగల్లు జిల్లా పాలనసరఫరా సహకార సంఘానికి అధ్యక్షులుగా శ్రీ చింతకుంట రంగారెడ్డిని నియమించింది.

ఈ సరఫరా సంఘానికి ప్రియతులు గంగు సత్యనారాయణ, ఆర్ల్లి బుచ్చయ్య కందుకూరి లక్ష్మీనరసింహారెడ్డి, యం. ఎల్. ఎ. గాదేపల్లి పుల్లయ్య వరంగల్లు మార్కెటింగ్ సహకార సంఘాధ్యక్షులు యం. వెంకట్రామనర్సయ్య, ఎ. అనార్డన్ రెడ్డి మరియు ఎస్. రామకృష్ణయ్య కౌదరగార్లు సభ్యులుగా ఎన్నుకోబడినారు.

గత సంవత్సరము ప్రభుత్వము ఈ సహకార సంఘానికి రు (ఆరు) లక్షల రూపాయలను కేటాయించింది. కాని రాజకీయ వర్గ విభేదాలవలన ఈ కమిటీ ఏర్పాటుకాలేదు. అందువలన నిధులయోగం అయింది. తిరిగి దానిని ఈ సంవత్సరము కేటాయించేయాచనలు చాలా స్వల్పంగా అయ్యేట్లు తెల్పబడుతూంది.

(మా. వి.)

సహకార సంస్థల అధ్యక్షకార్యదర్శుల సమావేశం

(మా. వి.)

జోగిపేట, మార్చి 18

స్థానిక జిల్లాలో వున్న సహకార సంఘాల అధ్యక్షకార్యదర్శుల సమావేశము యీ నెలలో జరిగినది. ఈ సమావేశమునకు మెదక జిల్లా సహకార బ్యాంకుఅధ్యక్షులు శ్రీ పి. నరసింహారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించిరి.

సమితి అధ్యక్షులు శ్రీ యస్. లక్ష్మారెడ్డి జిల్లా అభివృద్ధి కార్యాధికారి ఈ శ్రీ రామచంద్రరావు తదితరులు సహకార సంఘాల గురించి అనేక విషయాలను వివరించి సహకారసంఘాలు చేయవలసిన కృషిని ప్రస్తావించారు.

ఉన్మాద స్త్రీ గుర్తుగణం

జోగిపేట, మార్చి 18

అందోలు గ్రామానికి చెందిన పొర్కులకమ్మ అనే స్త్రీ యి టీ వల గ్రామంలోని పెద్దచెరువులోపడి మరణించింది. ఈ స్త్రీకి ఒక సంవత్సరంనుండి ఆరోగ్యము బాగులేక మనో వంచలవముతో తిరుగుచుండెను. చివ్రి తనము తో యీ చెరువులోపడి మరణించిందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. జోగిపేట పోలీసు వంచనామ చేసినారు. (మా. వి.)

హైదరాబాదు కల్చరల్ అసోసియేషన్ కార్యవర్గం

హైదరాబాద్, మార్చి 18

ఈ నెల 10న జరిగిన హైదరాబాదు కల్చరల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశములో సంస్థకు జరిగిన ఎన్నికలలో నూతన కార్యవర్గానికి యీ క్రింది వారు ఎన్నికయినారు. అధ్యక్షులు శ్రీయుతులు ఎస్. సత్యనారాయణరావు. సురేశ్ ఆనంద్, గౌరవ సంయుక్త కార్యదర్శులు శ్రీ పి.ఎస్. అండూస్, శ్రీ పి. సత్యనారాయణ, కోశాధికారి శ్రీ ఆర్. రంగనాథం.

అనంతరం సమావేశంలో సభ్యులు మాజీ రాష్ట్రపతి మృతికి సంతాపము తెలుపుతూ సానుభూతి తీర్మానంచేసి 2 నిమిషాలపాటు మౌనాన్ని పాటించారు.

సెంట్రల్ రైల్వే

నోటీసు

భారతాధ్యక్షుని పక్షాన సికింద్రాబాద్ గూడ్స్ ఆఫీసులో గల ఎవరూల్లైయిము చేయబట్టి ఎవరికి చెందనట్టి సామాను (దీని వివరములు గల పట్టిక సికింద్రాబాద్ అన్ క్లెయిమ్డ్ గూడ్స్ ఆఫీసు నోటీసులోర్డుపై తలదు) బహిరంగ వేలములో 1988 ఏప్రిల్ 7 వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు భారతరైల్వేలచట్టం 55 మరియు 58 సెక్షన్ల అనుసరించి విక్రయించబడుతవి. హక్కాదారులు తీసుకువచ్చే వస్తువుల సరియగువర్ణన సంఖ్యా సామ్యతగూర్చి రైల్వే వారు బాధ్యత వహించరు అవసరమని తలచినచో ఏ వస్తువునైనా హక్కాదారులనుండి తీసుకోవడానికి హక్కు వారికలదు. హక్కాదారులకు ఉంచేవస్తువుల 1988 ఏప్రిల్ 6 వ తేదీ శనివారం ఉదయం 11 నుండి 11 గంటల మరియు 2 నుండి 5 గంటలలోగా పరిశీలించుకోవచ్చును.

సెంట్రల్ రైల్వే

నోటీసు

భారతాధ్యక్షుని పక్షాన సికింద్రాబాద్ పార్సిల్ ఆఫీసులో ఎవరూల్లైయిము చేయబట్టి ఎవరికి చెందనట్టి సామాను (దీని వివరములు గల పట్టిక సికింద్రాబాద్ అన్ క్లెయిమ్డ్ గూడ్స్ ఆఫీసు నోటీసులోర్డుపై తలదు) బహిరంగ వేలములో 1988 ఏప్రిల్ 7 వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు భారతరైల్వేలచట్టం 55 మరియు 58 సెక్షన్ల అనుసరించి విక్రయించబడుతవి. హక్కాదారులు తీసుకువచ్చే వస్తువుల సరియగువర్ణన సంఖ్యా సామ్యతగూర్చి రైల్వే వారు బాధ్యత వహించరు ఏదైనా పరుసు సమహక్కాదారులో ఉంచకుండా ఉపసంహరించుకునే హక్కు వారికలదు. హక్కాదారులకు రెండు రోజులు ముందుగా ఆఫీసు సమయములో ఈ సామగ్రిని సికింద్రాబాద్ పార్సిల్ ఆఫీసులో పరిశీలించుకోవచ్చును.

టెండర్ నోటీసు

1వ ఏప్రిల్ 1988 వ సం॥ నుండి 31వ మార్చి 1984 వరకు ఈ క్రింద నుదహరించబడిన పనులకు వేరు వేరు కవర్లలో సీల్డు టెండర్లను హైదరాబాద్ స్టేట్ బ్యాంకులో అక్రెడిటు దర్శనమును కట్టిన రసీదుతోపాటు ప్రభుత్వ డిస్టిలరీస్ జనరల్ మేనేజర్ (ఆం॥ప్ర॥) వారికి 28వ మార్చి 1988 సాయంత్రము 8 గం॥ లోపల వేరు విధముగా పంపవలెను.

1. హైదరాబాద్ బాగ్ గేట్ రైల్వే స్టేషనునుండి బాలాయనగూడలోనుండు ప్రభుత్వ డిస్టిలరీస్ కు 8000 నుండి 8500 టన్నుల బరువుగల బొగ్గును రవాణాచేయుట. మెట్రిక్ టన్నుకధర తెలుపవలెను. దీనికి అర్నెస్టు ద్రవ్యము 1000 రూ॥ లు.

2. ప్రభుత్వ ఆల్కహాల్ కర్మాగారము చెర్లపల్లి జామా రెడ్డి జాలూరా, లేక బోధన్ పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీనుండి స్పిరిటును బాలాయనగూడలోనుండు ప్రభుత్వ డిస్టిలరీస్ కు రవాణాచేయుట. రవాణా కంట్రాక్టరు భాగీదారులు బాలాయనగూడ ప్రభుత్వ డిస్టిలరీస్ నుండి చెర్లపల్లి ప్రభుత్వ ఆల్కహాల్ ఫ్యాక్టరీకును మరియు బోధన్ కును, ఎక్కడికి అవసరమైన అక్కడికి తీసికొనిపోయి ఆ స్థలములనుండి స్పిరిటును బాలాయనగూడలోనుండు ప్రభుత్వ డిస్టిలరీస్ కు చేర్చవలయును. ధరలు చేయునపుడు మైలు 1 కి॥ 100 టిన్నుల ధర, ఇరువైపుల సరకును ఎక్కుటకు దింపుటకు అగుఖర్చులతోసహా తెలుపవలెను. దీపాకాటు చేయవలసిన అర్నెస్టు ద్రవ్యము 1000 రూ॥ లు.

3. బాలాయనగూడలోనుండు ప్రభుత్వ డిస